# ఎందుకు అల్పమైన బెత్లెహేము ?

# Why Little Bethlehem ?

ఈ ఉదయకాలమున ఈ వేదికమీద పైన ధరించుకొను కోటును ధరించుట, ఒకవిధముగా అది వింతగా కనబడుతుంది. అయితే సంఘము నాకు ఇచ్చిన ఆ చక్కని ఓవర్‌కోటును ధరించుటకు నేను ఎంతో సంతోషముగా యున్నాను. మొన్నటి దినమున సహోదరుడు నెవిల్ ఆ చక్కని సూటును ధరించియుండుటను నేను చూసియున్నాను, అది ఆయనకు ఎంతోచక్కగా సరిపోయి యున్నది, మరియు నేను ఇలా తలంచాను, మంచిది, అది చాలా చక్కగా కనబడినది, మరియు సంఘము దానిని గూర్చి మాట్లాడుచున్నది, నేననుకొన్నాను, “నేనును నా ఓవర్‌కోటును వేదికమీద ధరిస్తాను”, నేను కేవలము...

2. మనము ఎన్నడూ పైకి ఎదుగలేము. మనము ఎల్లప్పుడు... మరియు నేను ఎదుగుట నాకు ఇష్టము లేదు. దాని విషయము ఏమిటి? లూథర్ సహోదరుడా, దాని విషయము ఏమిటి? లేదు, నేను ఎన్నడూ పైకి ఎదుగుట నాకు ఇష్టము లేదు. మనము ఎల్లప్పుడు చిన్నపిల్లలవలె మిగిలి పోవలసియున్నాము.

3. (నెవిల్ సోదరుడు అన్నాడు, బ్రెన్‌హాం సోదరుడా, ఈ ఉన్నతమైన శ్రేణికి చెందిన సేవకులలోని ఒకరివలె నీవు అలంకరించుకొనియున్నావని నేను తలంచాను. నేను మూలనుండి నా కంటితో సరిగ్గా చూసియున్నాను. “బ్రెన్‌హాం సోదరుడా, నీవు ఒక అంగీని ధరించియున్నావని నేను తలంచాను, సంఘము నవ్వుచున్నారు-ఎడి). ఆ చక్కని ఓవర్‌కోటను బట్టి కృతజ్ఞతలు.

4. మంచిది, అది నేనంటాను-అది... ఒకటి నాకు, ఎంతో అత్యవసరముగా కావలసియున్నది, మరియు ఇది నేను ఎన్నడైనా కలిగియున్న శ్రేష్టమైనది. మరియు నిశ్చయముగా నేను దానిని మెచ్చుకొను చున్నాను. సహోదరుడు రాయ్‌రాబర్‌సన్ ఈ ఉదయమున ఇక్కడ యున్నాడో లేదో నాకు తెలియదు. ఆ కోటును ఎన్నుకొనుటకు అతడు ఒక కార్యము

చేసియున్నాడు. మరియు అది చక్కని ఎన్నికయైయున్నది. మరియు మేము – మేము దానిని కలిగియుండుటలో ఎంతో సంతోషపర్చబడ్డాము.

5. ఈ ఉదయమున సజీవుడైన దేవుని యొక్క గృహములోనికి తిరిగి వచ్చి, ఆయన యొక్క ప్రశస్తమైన వాక్యముచుట్టూ సహవాసముచేయు ఈ అద్భుతమైన సమయములను బట్టి మేము ఎంతో సంతోషపడ్డాము.

6. ప్రభువు చిత్తమైనయెడల, ఇప్పుడు వెంటనే నేను తప్పక విదేశములకు వెళ్ళవలసియున్నది. బిజినెస్‌మెన్స్‌వాయిస్‌లో ఈ వచ్చే నెల నేను విదేశములకు వెళ్ళవలెనని నేను తలుస్తాను, మేము దూరములో యుండగా మీరందరూ మా కొరకు ప్రార్థించమని, మీ ప్రార్థనలన్నిటిని అభ్యర్థించుచున్నాము. నా విదేశముల కూటములు బాగుగా యుండబోవు నట్లు కనబడుచున్నది, ఏలయనగా అక్కడ అది బాగుగా తీసుకొంటుంది. అమెరికాలో...

7. నేను దానిని వినియున్నానని సహోదరుడు మెర్సియర్‌కు నేను చెప్తూ చున్నాను...మొదటగా అతడు నాకు రికార్డుప్లేయర్‌ను ఇచ్చియున్నాడు, నా ప్రసంగములలో కొన్ని దానిమీద రికార్డుచేయబడియున్నది, అప్పుడు నేను గ్రహించాను, ఎన్నడైనా ఎవరైనా నా మాటలు విన్నట్లైతే, అది వారికి దేవుని యొక్క కృపగా యుండవలసియున్నది, కారణము నేను కొంచెము బాగుగా యుండవచ్చునని నేను తలంచాను.

8. అతడు అది కూడా టేప్ చేయుచున్నాడు. ఒక–ఒక–ఒక– ఒక చిన్న...నీవు ఆ భాగమును బయటకు తీసివేయుము. చూడండి? లేక, అతడు తనయొక్క బొటనవ్రేలును క్రిందకు అదిమిపెట్టుచున్నాడు, అది దానిని కత్తిరించివేయుచున్నదని నేను ఊహిస్తాను.

9. కాని నేను–నేను మీకు చెపుతాను, నేను ఎంతో ఆశ్చర్యపోయాను. నా జీవితములో నేను ఎన్నడైన విన్న బహు అధ్వాన్నమైన ప్రసంగము, అది నాదైయున్నది, అది నిజము, రికార్డు మీద–మీద–మీద, నేను...అది నన్ను ఎంతో ఉద్రిక్తునిగా చేసియున్నది, కనీసము నా రాత్రి భోజనమును నేను తినలేకపోయినాను. నేను రోగినయ్యాను, భోజనపుబల్లయొద్దనుండి వెళ్ళిపోయాను, ఆ రాత్రి నిద్రపోలేకపోయాను.

10. మరియు నిన్నటి దినమున సహోదరుడు ఉడ్‌తో కలసి కెంటక్కీ లోనికి వెళ్ళాము. తిరిగివస్తూ నేను అన్నాను, “ఉడ్ సోదరుడా, ఎన్నడైనా ఒక మనిషివచ్చి, నేను మాట్లాడుట ఒక మనిషి వినుటను నేను ఎలాచూడ గలను. అది ఎంతో హీనముగా- ఎంతో హీనముగా యున్నది, నాకైనేను అలా దానిని తిరిగి చెప్పుచున్నాను. మరియు, ఓ, వ్యాకరణము తప్పిపోవుట, మరియు గురుతులుపెట్టుట, అక్కడ అవిలేవు-ఏమీలేవు”. నేను కేవలము... నాకు తెలియదు. నేనన్నాను, “అది మరొక మార్గములో నన్ను ప్రోత్సహించి నది, అది దేవుడైయుండెనని తెలుసుకొనుట, లేనియెడల ఏ ఒక్కరూ ఏమాత్రము నా మాటలు వినుటకురారు (తె॥త॥దారుడు). అది నిజము.

11. నేను సహోదరుడు కాలిన్స్‌తో మాట్లాడుచుంటిని. అతడు ఈ స్థలములో యున్నాడని నేను అనుకొంటాను. కాబట్టి నేను అతనితో అన్నాను. అతడు వచ్చినపుడు, దానిని గూర్చి నేను అతనితో అన్నాను. అతడు వచ్చినపుడు, దానిని గూర్చి నేను అతనితో చెప్పుచుంటిని. నేను చెప్పాను, “కానిల్స్ సోదరుడా, నేను యథార్థముగా...” నేను అన్నాను, “ఒక బోధకుడిగా, నాకు దరిదాపుగా చక్కని 30 సంవత్సరములున్నాయి, అయినా ఒక ప్రసంగము అనగా ఏమిటో నేను తప్పక నిశ్చయముగా ఎరుగవలసి యున్నది. నేనన్నాను, “నేను ఎన్నడైనా వినిన అత్యంతహీనమైన ప్రసంగము నాదే” (తె॥త॥దారుడు).

12. మరియు అతడు-అతడు ఒక మెథడిస్టుబోధకుడై యున్నాడు, మరియు ఆయన సోదరుడు మెథడిస్టు సంఘశాఖలో ఒక చక్కని మనిషి. మరియు అతడన్నాడు, “మంచిది”, అతడు అన్నాడు, “బ్రెన్‌హాం సోదరుడా, నేను నీతో చెపుతాను”, అన్నాడు, నీవు గురుతులుపెట్టుట (Punctuation), నీ మాటల సముదాయము సరిగా ముగించబడుటలేదు, మరియు అలాటివి యున్నవి, అయితే, “నేన్నాను”, నీవు పెంతికొస్తు దినమున బోధించిన వ్యక్తిని గూర్చి నీవు ఎన్నడైనా తలంచావా, అతడు కనీసము తన పేరును కూడా వ్రాయలేదు-పేరు? అతని పేరు పేతురు. అన్నాడు, “అది సరిగా గురుతులుపెట్టియుండలేదు.”

13. అయితే నీవు చూడు, ఒక మనిషి యొక్క కన్నులను దానిమీద ఉంచునదేమనగా, మీరు ఈ రేడియో ప్రసారములను వింటారు, మరియు అవన్నియూ ముందుగానే వ్రాయబడినవి, మీరు చూడండి, మరియు వారు-వారు దానిని వ్రాయగలరు మరియు దానికి గురుతులు పెట్టగలరు, కారణము వాటిని వారు చదువుచున్నారు.

14. చార్లెస్ ఫుల్లర్ ఒక తొట్టె వెనుక నిలబడి, (తన వేదిక కొరకు), అలా భోధించుచున్నప్పుడు నేను అతని కొరకు నిలబడియున్నాను. మరియు అతడు చెప్పిన సమస్తమునూ, కిందచూసి చదివియున్నాడు, నంబర్ ఒకటి, నంబరు రెండు, నంబరు మూడు, నంబరు నాలుగు, అని చివరకు ముగించు వరకు చదివియున్నాడు, మరియు దానికి సమయము పూర్తియైపోయినది. అది అంతయూ సెన్సార్ చేయబడినది, రేడియో సెన్సార్చేసినది, సమస్తమూ.

15. కారణము, బిల్లీగ్రహం విషయములో కూడా, అతనిది అంతా నేను చూసియున్నాను, వారు కేవలము అక్కడ నిలబడిమాట్లాడతారు, వారు దానిని చదువగలిగినంత తొందరగా దానిని చదువుతారు, మరియు అప్పుడు అది అంతయూ సిద్ధమైనది, కాబట్టి మీరు మాటలకు గురుతులు పెట్టుటను పొందుతారని నేను ఊహిస్తాను. పంక్షుయ్యేషన్ (Punctuation) అనగా భావము వ్రాయునపుడు గురుతులు పెట్టుట అని భావము. తె॥త॥దారుడు.

16. కాని నాతోయున్న ఇబ్బందియేమనగా, నేను కనీసము దానిని చదువలేను. కాబట్టి నేను దానిని వ్రాసినట్లైతే, నేను దానిని చదువలేనని నాకు నిశ్చయతయున్నది. కాబట్టి-కాబట్టి అది అద్భుతమైనకృపయైయున్నది. ఆయన మనకు ఏమిచేయగలడో చూచుటకు, అది అదికాదు? (సంఘము "ఆమెన్" చెప్పియున్నది-ఎడి). కాని దానిని లోనికి ప్రారంభించుటకు, ఈపాత సంత్సరమును ముగించుటకు, మరొక నూతనసంవత్సరమును ప్రారంభించుటకు, నేను కృతజ్ఞుడనైయున్నాను.

17. నేను ఒక ప్రార్ధనావరుసనుగూర్చి వినియున్నాను, నేను నిశ్చయముగా ఆ ప్రార్ధనావరుసను వినుటలో కూడా నేను నిశ్చయముగా తృప్తిచెందియుండలేదు. ఆరీతిగా నేను ప్రసంగించిన దానిని మరలా నేను

వినుట అనునది అది మొదటిసారియైయున్నది, ఒక వర్తమానము కొరకు, నేను నిశ్చయముగా ఆశ్చర్యపడ్డాను. ప్రార్ధనావరుసలు సరిగా వెళ్ళలేదు–లేదు. అది నెరవేరుతుందని నేను తలుస్తాను, కొద్దిసమయము తరువాత వారు నమ్మకముందు ప్రతిఒక్కరూ వారిని గూర్చి సమస్తమును ఎరుగవలసిన వారుగా అది ఆలాగుయుంటుంది, మరియు మొదటిసంవత్సరము ప్రారంభములో నేను దానిని మార్చగోరుచున్నాను. మరియు దేవుడు ఎక్కడ మాట్లాడతాడో అక్కడే సరిగ్గా ప్రార్ధనావరుసను ప్రారంభిస్తాను. “ఈ వ్యక్తి సరియైన స్థితిలోలేదు”, లేక అతనితో ఏదో తప్పుయున్నది. నేను వారితో ఆగుతాను, వారిలో మిగిలినవారందరూ తిన్నగా ముందుకు వెళతారు. కారణము...ఆరీతిగా నీకు తగినంతగా దొరకదు. చూడండి? ప్రజలు వారు ఎక్కడనుండి వచ్చారో, వారు ఎవరైయున్నారో, మరియు వారు ఏమిచేసి యున్నారో వారికి తెలుసు. అయితే తిన్నగా దేవునితో వరుసగా లేనిది ఏదో వారు కనుగొంటారు, ఆ సమయమలోనే దానిని ఆపవలసియున్నది, చెప్పండి, “ఇది అదేయైయున్నది”. చూడండి? కాబట్టి నేను అనుకొంటాను, బహుశ, అక్కడ కొంతమార్పు జరుగవలసియున్నది, సహోదరుడు లియో, నేను వాటిని వినియున్నందున, రాబోవు సంవత్సరములో దేవుడు మనకు సహాయము చేస్తాడని నా నమ్మకము.

18. ఇప్పుడు, రాత్రి ఆలయమునొద్ద ఇక్కడ కూటములు యున్నవని నేను నమ్ముతాను. ఈ రాత్రికి సహోదరుడు రడ్డెల్‌తో 62 నెంబరులో ఆపైన అక్కడ నేను యుండవలసియున్నాను. ఇక్కడ వారు రాత్రి వేచియుండు కూటమును కలిగియున్నారని నేను గ్రహించాను. మరియు సహోదరుడు రడ్డెల్ ఆ వేచియుండుకూటము కొరకు నన్ను అడిగియున్నాడు, కాని తిరిగి ఆ కూడిక కొరకు ఆలయమునొద్దకు వచ్చుటకు బహుశ నేను ఆలోచించు చున్నాను, కారణము నేను ఎల్లప్పుడు నూతనసంవత్సరవేడుక కొరకు ఆలయమునొద్ద యుండుటకు ప్రయత్నించియున్నాను. ఇక్కడయున్న సహోదరులతో ఇక్కడకు తిరిగిరావాలని నేను కోరుకొనియున్నాను. కాబట్టి కొంచెముగా ఒకవిధముగా నేను రాజీపడియున్నాను, మరియు ఆపాత 62వ నెంబర్ క్లబ్ దగ్గర నేను సహోదరుడు రడ్డెల్‌తో యుంటాను, ఆ

క్లబ్బు ఒక-ఒక ఆలయముగా మార్పుచెందియున్నది. తరువాత బుధవారము రాత్రికి తిరిగి ఇక్కడ వేచియుండుకూడికలో యుంటాను. మరియు తరువాత, గురువారము, మేము చికాగో వెళతాము, మరియు తరువాత ఇంకా ముందుకు ఇంకా ముందుకు ఫిలదెల్ఫియాకు వెళతాము, మరియు తరువాత విదేశములకు వెళతాము.

19. ఈ ఉదయమున, మిమ్ములను ఎక్కువ సమయము ఉంచను, కారణము, అది, మేము ఇంటర్వ్యూను కలిగియున్నాము, మరియు కూటములు ముందుకు కొనసాగుతాయి.

20. మరియు నేనంటాను, ఇక్కడ జరిగిన చివరి కూడికనుండి, ఓ, గతచివరికూడికలో ప్రార్ధననుబట్టి ముందుకు వచ్చిన ఫలితములనుబట్టి నేను ఎంతో కృతజ్ఞునైయున్నాను. ఆయన ప్రజలు ఏకముగా కూడినపుడు, మన ప్రభువు నిశ్చయముగా చేయుకార్యము, అది ఒక అద్భుతముగా యుంటుంది. వారు...ప్రభువు యొక్క నామమును పిలుచువారు, ఏకముగా సమావేశమైనపుడు, “అది ఆవిధానములోనే యున్నదని నేను నమ్ముతాను, “మరియు-మరియు ప్రార్ధించుట, అప్పుడు దేవుడు పరలోకము నుండి వింటాడు”.

21. కాబట్టి ఇప్పుడు, మనము ఈ వర్తమానము కొరకు అవసరమైన ప్రేరేపణ ఆయన మనకు ఇచ్చునట్లుగా, ఒక్కక్షణము ఇప్పుడు మనము తలలువంచుదాము.

22. ప్రభువా, తరతరములన్నిటిలో నీవే మాకు ఆశ్రయమును మరియు దుర్గమునైయున్నావు. మా ముందున్న మా పితరులు నీయందు నమ్మికయుంచారు, మరియు వారు నిరుత్సాహపర్చబడలేదు. నీ పరిశుద్ధమైన నామమునందు వారు విశ్వాసముంచారు, మరియు వారు ప్రకాశించుచున్న జ్యోతులుగా ముందుకు తేబడియున్నారు. మరియు మేము వారిపైపు చూచు చున్నాము, ఆ కవి చెప్పియున్నట్లుగా, కాలము యొక్క ఇసుకల మీద పాదముద్రలు. కాలము యొక్క ఇసుకలపై మా భాగములు మాకు పాదముద్రలుగా మా వెనుక విడువబడతాయి. అప్పుడు నీయందు విశ్వాసముంచినవారు ఎల్లపడు, ఒక్కసారికూడా తప్పిపోకుండా బయటకు

వచ్చినట్లుగా మేము చూస్తాము. వారు విస్తారమైన లోతైన జలములు మరియు-మరియు గొప్ప శోధనలు మరియు హింసలుగుండా వెళ్ళియున్నప్పటికి, అయినా ఇంకనూ, అంతములో ఎల్లప్పుడు నీవు వారని బయటకు తీసుకొని వచ్చావు. "జయించువారికంటె మిన్నగా యున్నారు", కారణము నీవు దానిని చేస్తావన్నది నీయొక్క వాగ్ధానవాక్యమైయున్నది.

23. ఈ చిన్నసంఘమును మీరు దీవిస్తారని ఈ దినమున మేము ప్రార్ధనచేయుచున్నాము. దానియొక్క కాపరియైన మామంచి సోదరుడు, సహోదరుడు నెవిల్ మరియు ఆయన కుటుంబమును దీవించండి. ఈ వచ్చుచున్న సంవత్సరములో మీరు ఆయనతోయుండాలని, ఎంతోగొప్పగా నీవు ఆయనను అభిషేకించాలని-మరియు ప్రతిమార్గములో నీవు ఆయనను దీవించాలని మేము నిన్ను అడుగుచున్నాము. ఆయన కుటుంబములోని వారందరికి ఆరోగ్యమునిమ్ము, ఎదుగుచున్న పిల్లలను బలపరుచుము. సోదరుడు నెవిల్‌ను బలముగాను మరియు ఆరోగ్యముగాను యుంచుము.

24. ఈ సంఘమును మరియు దానిలోని ప్రతిసభ్యుని దీవించుము. ధర్మకర్తలబోర్డును దీవించుము, నిజమైన ధైర్యముగల దేవుని మనుషులుగా మేము ఎలా వారిని ప్రేమిస్తామో, మరియు పెద్దలబోర్డును దీవించుము, వారు కూడా ధైర్యముగల నీయొక్క సేవకులైయున్నారు. మరియు ఇక్కడకు వచ్చుచున్న ప్రజలందరినిబట్టి, ప్రభువా, మేము వారినిబట్టి నీకు కృతజ్ఞులము. ఎన్నోసంవత్సరములుగా, ఈచిన్నపాతగుంట, ఒక కలుపుమొక్క మాసికగా యుండి, ఇప్పుడు దేవునిరాజ్యము కొరకు ఒక లైట్‌హౌస్‌గా తయారుచేయబడి యుండియున్నదని ఎరుగుట నా హృదయమునకు మంచిభావన కల్గించు చున్నది. దేవా, యేసు తిరిగివచ్చువరకు అది నిలబడియుండునని నేను ప్రార్ధన చేయుచున్నాను. ఇక్కడయున్న ఎన్నో గొప్పఆత్మలు, గొర్రెపిల్ల యొక్క రక్తములో కడుగబడి, ఆ దినమున ముందుకు వచ్చుదురుగాక, దానిని దయచేయుము.

25. ప్రభువా, ఈ ఉదయమున నీ ధన్యమైనవాక్యమును మేము తెరువబోవుచుండగా, దానియొక్క పుటలను ఒక అంశము కొరకు వెనుకకు త్రిప్పుచుండగా, మాకు తెలుసు నీవుమాత్రమే దానియొక్క సందర్భమును

ఇవ్వగలవు. మరియు దేవా, నీ వాక్యమును నీవు అభిషేకించుమని మేము ప్రార్థనచేయుచున్నాము. అది తిన్నగా ప్రజలయొక్క హృదయములలోనికి వెళ్ళి, వారికి మేలుచేయునుగాక. అవిశ్వాసులనుండి విశ్వాసులను తయారు చేయుము. మరియు క్రైస్తవులను బలపర్చుము. రోగులను బాగుచేయుము. నిరుత్సాహపడినవారికి ధైర్యమును దయచేయుము, మరియు నీకే మహిమను తెచ్చుకొనుము. ప్రభువా, దీనిని చేయుటకొరకు, మాట్లాడుపెదవులను మరియు వినువారి యొక్క చెవులను సున్నతి చేయుము. ఏలయనగా యేసు నామములో మేము దానిని అడుగుచున్నాము. ఆమెన్.

26. గత ఆదివారమునుండి, నా హృదయములోపడిన ఒక చిన్న అంశమును నేను ప్రకటించుచున్నాను. యేసును చూచుటకు వచ్చిన జ్ఞానులనుగూర్చి, వారు తూర్పునుండి పడమరవరకు వారు వెంబడించిన నక్షత్రమును గూర్చి నేను మాట్లాడుచుంటిని. అది చదువుతూయుండగా, నేను ఒక లేఖనమును తాకాను, ఒక జైలులోని కూడికనుబట్టి, అప్పుడు క్రిస్మస్ వేడుకకు నేను ఇక్కడకు చేరుకొనలేను. నేను అనుకొన్నాను, ఈరోజు "ఎందుకు అల్పమైన బెత్లెహేము?" అను అంశమును గూర్చి మాట్లాడాలని కోరుకొన్నాను.

27. ప్రవక్తయైన మీకా గ్రంథమునుండి, చిన్నప్రవక్తలలో ఒకరు, 5వ అధ్యాయము 2వ వచనమును నేను చదువగోరుచున్నాను. అది ఇలా చదువుతుంది.

"బెత్లెహేము ఎఫ్రాతా, యూదా వారి కుటుంబములలో నీవు స్వల్ప గ్రామమైనను నాకొరకు ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలోనుండి వచ్చును; పురాతనకాలము మొదలుకొని శాశ్వితకాలము ఆయన ప్రత్యక్ష మగుచుండెను".

28. అక్కడ లేఖనము మీద ఒక మచ్చను నేను కలిగియున్నాను, ఆ కారణమునుబట్టియే, ఆమాట ఏమైయుండెనో, ఆ సమయమునకు నేను చెప్పలేకపోయాను.

29. పాలస్తీనాలోని ప్రదేశములన్నిటిలో. మరియు అక్కడ ఎన్నో గొప్ప పట్టణాలు యున్నాయి, మరియ వాటియొక్క ప్రాంతములు, చరిత్రలో

ఎంతో ఎక్కువగా ఎరుగబడిన విద్యగల పట్టణములుగా అవి కనబడు చున్నాయి. మరియు చక్కగా కోటతో బలపర్చబడినవి, అతిపెద్ద పట్టణములు. దేవుడు ఎందుకు తనయొక్క కుమారుని జన్మస్థలముగా యుండుటకు చిన్న బెత్లెహేమును తప్పక ఎన్నుకొనియున్నాడు? అక్కడ ఎన్నో అతిగొప్పవి యున్నవి. మరియు, ఉదాహరణకు, చరిత్రాత్మకమైన జ్ఞానముగల యెరుషలేము, గర్వముగల యెరుషలేము, అక్కడయున్న వాటన్నిటికి అది ముఖ్యపట్టణమై యున్నది. మరియు అది పాలస్తీనాలోని పట్టణములలో అతిపొడవైన పట్టణములలో ఒకటి. మరియు ఎందుకు దేవుడు తన కుమారుని యొక్క జన్మస్థలముగా యుండుటకు అతిచిన్న బెత్లెహేము ఊరును ఎన్నుకొన్నాడని అప్పుడు మనము ఆశ్చర్యపడతాము.

30. అయితే లేఖనము చెప్పియున్నట్లుగా, “దేవుడు ఏదిచేయాలని ఉద్దేశిస్తాడో, అది జరిగించబడుతుంది. మరియు అది అక్కడయున్నది, దేవుడు ముందుగానే అది మార్గములో యుండుటకు నిర్ణయించియున్నాడు, లేనియెడల అదిఎన్నడూ ఆవిధానములో యుండియుండెదికాదు. మరియు అక్కడ లేఖనము చెప్పుచున్నది, అ॥కా॥ 15వ అధ్యాయములో, అది, “అక్కడ ఏదియు ఆకస్మికముగా జరుగులేదు”. దేవుడు సమస్తమును ఎరిగియున్నాడు. అది అలా జరుగుటకు కేవలము అది జరగులేదు. అది అలాగైయుండెను, దేవుడు దానిని ఆవిధానములో సిద్ధము చేసియున్నాడు.

31. మరియు అప్పుడు, పరిమితితోకూడిన చిన్నమనస్సులతో దానిని ఆలోచించుట ప్రారంభించినపుడు, “ఆ గొప్ప పరలోకపురాజు, ఒక రాజధాని వంటి పట్టణమునుకాక, ఎందుకు అలాటి ఒక చిన్న స్థలాన్ని ఎన్నుకొన్నాడు? దానికిబదులుగా ఏదో...”

32. కనీసము బెత్లెహేముకంటె అతిగొప్ప ఆత్మసంబంధమైన వృత్తాంతము కలిగిన ఎన్నోస్థలములు అక్కడయున్నాయి. ఉదాహరణకు, వాటిలో కొన్ని షిలోహువంటివి యున్నాయి. షిలోహు ఇశ్రాయేలువారికి ఒక అతిప్రాచీనమైన ఆరాధనస్థలముగా యున్నది, వారు అక్కడికి ఏటేటా వచ్చేవారు...ఈ గొప్పస్థలములోనే దేవుని యొక్క మందసము విశ్రమించి యున్నది. మరియు అలాగైతే, షిలోహులో ఆయన ఎందుకు జన్మించలేదని నేను ఆశ్చర్యపడతాను?

33. తరువాత అక్కడ గిల్గాలు యున్నది, అది మరొక గొప్ప ఆత్మసంబంధమైన ఆరాధనాస్థలమైయున్నది. ఎందుకు దేవుడు ఆయన గిల్గాలులో జన్మించుటకు ఇష్టపడలేదు?.

34. మరియు అక్కడ మరొకటియున్నది, అదే సీయోను, సీయోను పర్వతశిఖరముపై యున్నది. మరియు అలాగైతే యేసు ఎందుకు సీయోనులో పుట్టియుండలేదని మనము ఆశ్చర్యపోతాము, కారణము అది ఒక గొప్ప చరిత్రాత్మకమైన స్థలమైయున్నది, అక్కడ గతించిన యుగములగుండా ప్రభువు తన ప్రజలను దీవించియున్నాడు.

35. బహుశ ఆయన సీయోనును కాని లేక గిల్గాలునుగాని లేక షిలోహునుగాని లేక ఇతర స్థలములలో, వారు గొప్ప దీవెనలు మరియు ఉపదేశములు పొందిన స్థలములలో ఒకదానిని ఎన్నుకొని యుండవలసి నట్లుగా అది కనబడుతుంది.

36. అక్కడ హెబ్రోను వంటి గొప్ప పట్టణములు యున్నవి. ఒక ఆశ్రయపురముగా, ఒక సురక్షితమైన స్థలముగా, ఒక మనిషి కోరుకొను స్థలముగా అది యుండియున్నది. అక్కడ రామోత్గిలాదు యున్నది, అది ప్రజలువచ్చు మరొక ఆశ్రయపురము, అది ఆయన జన్మించుటకు తగిన స్థలముగా యున్నది.

37. బహుశ, నేను దానిని గూర్చి ఆలోచించుచుంటిని, నేను ఆయనను కాదేషు బర్నియాకు తెచ్చియుండేవాడను, కారణము అక్కడ తీర్పు పీఠముయున్నది, మరియు ఒక ఆశ్రయ స్థలముయున్నది. బహుశ ఆయన జన్మస్థలమునకు నేను ఆయనను ఆ దేశమును తెచ్చియుండవచ్చు లేక బహుశ మనము వేరే కొన్ని పట్టణములను మనము ఎన్నుకొనేవారము.

38. అయితే, నీకు తెలుసా, కనీసము చిన్న ప్రాధాన్యతలేనివి బైబిలులో ఎంతో అర్థవంతముగా యున్నవి. యేసు దానిని చెప్పియున్నాడని నేను నమ్ముతాను, అదేమనగా, “మీరు ధర్మశాస్త్రములోని బరువైన వాటినిచేస్తూ, మీరు వాటిని దాటిపోతారు, దానికంటే, “మీరు చిన్నవాటిని దాటివెళ్ళి పోతారు”. మరియు కొన్నిసార్లు, చిన్నవే పెద్దవాటిని ఏకముగా పట్టుకొని యుంటాయి. అయితే, సమస్తములోని సమస్తమూ, ఆ గొప్ప

యంత్రములోని చక్రముయొక్క పల్లు, ఖచ్చితముగా దేవుడు నిర్దేశించియున్న విధానములో దేవుడు పిలిచియున్నట్లుగా సరిగ్గా, అవి తిరుగుతాయి. అక్కడ వాటిలో ఒకటి తనస్థానమును పోగొట్టుకొనదు. దేవుడు అన్నిటిని ముందుగానే నిర్ణయించియున్నాడు, మరియు అది తప్పక సరిగ్గా ఆ స్థానమును తాకవలెను.

39. మనము అలాటి విశ్వాసమును పొందియున్నప్పుడు, "వీటన్నిటి వెనుక ఎవరున్నారు?" అని మనము ఆలోచించుటకు ప్రారంభిస్తాము. ఈ గొప్ప దేవునియొక్క క్రమమును త్రిప్పుచున్న ఆ ముఖ్యమైన స్ప్రింగ్ ఏమిటి? అది పరిశుద్ధాత్మయైయున్నాడని మనము కనుగొంటాము. కార్యములు చేయుటకు అది మనుషుల చేతులలోనికి విడిచిపెట్టబడలేదు; కాని పరిశుద్ధాత్మ యొక్క చేతులలోనికి అది విడిచిపెట్టబడినది, మరియు ఆయనే ముఖ్యమైన స్ప్రింగ్‌యైయున్నాడు, పరికరములోని మిగిలిన భాగములన్నిటిని ఆయన పొందగలిగినట్లైతే, అది పరిపూర్ణముగా పనిచేస్తుంది మరియు దేవుని యొక్క సమయమును ఖచ్చితముగా పాటిస్తుంది.

40. అప్పుడు మనము దానిని చూస్తాము, మనము గొప్పకార్యములను చూస్తున్నప్పుడు మరియు మనము ఎలావాటిని కలిగియున్నామోనని, అప్పుడు మనము మన మనస్సులో ఆశ్చర్యపోతాము. మరియు అప్పుడు దానిని ఆలోచించుట అది ఈ దినమున మనకు ఎంతో ఆధరణను ఇస్తుంది, బహుశ, మనము ఒక చిన్న గుంపుప్రజలమైయున్నట్లైతే, బహుశ మనము లోకమునకు ప్రఖ్యాతిగాంచినవారము కాకపోయినను, పెద్దసంఘములకు మరియు సంఘశాఖలకు. ఇంకనూ, దేవుడు కొన్నిసార్లు ఆ చిన్న సామాన్యమైన వాటిని వాడుకొంటాడు.

41. కారణము, అది లేఖనములో కూడా వ్రాయబడినది, "చిన్నమందా, భయపడకుడి, మీకు రాజ్యము అనుగ్రహించుట మీ తండ్రికి ఇష్టమైయున్నది". ఎలాటి ఆదరణ! నిశ్చయముగా యేసును చిన్న బెత్లెహేములో జన్మించవలసియున్నదని నాకుతెలుసు, అట్లు చిన్నమందగా యున్నవారికి తండ్రి తన రాజ్యమును అనుగ్రహించును, కారణము అది వ్రాయబడినది. మరియు లేఖనమంతయూ ప్రేరేపణ ద్వారా ఇవ్వబడినది,

మరియు లేఖనము నిరర్ధకముకాదు. అవి తప్పక నెరవేరవలసియున్నది. కాబట్టి దానిని ఎరుగుట– అది మనకు నిరీక్షణను ఇస్తుంది, అది ఒకచిన్నమందయే రాజ్యమును ఎన్నుకొంటుంది, ఒక చిన్ననమ్మకమై విశ్వాసులగుంపు. నేను తప్పక చెప్పాలి, ఆ మందలో లేక ఆచిన్నమందలో నేను ఒకడనైయున్నానని నేను నమ్ముచున్నాను.

42. తరువాత దేవునియొక్క వాగ్ధానము ద్వారా ఇశ్రాయేలు ఎలా పాలస్తీనాకు వచ్చియున్నాడో మనలో దరిదాపుగా అందరికి అది పరిచయమైన గాథ. మరియు ఆ గొప్ప యెహోషువ ప్రతిగోత్రమునకు వారి స్వాస్థ్యమును పంచిపెట్టియున్నాడు.

43. అది నిశ్చయముగా, వాటినుండి నిజమైన భావమను పొందుటకు, తిన్నగా ఈ అంశముపై నిలిచియుండుటకు, ఒక మార్గములో ఈ విషయములన్నిటిని వరుసగా చేర్చుటకు, ఇప్పటి నుండి 6 గంటల వరకు మనము సమయమును కలిగియున్నట్లైతే; సమయము మనకు లేదు, సరిగ్గా 30 లేక 40 నిమిషములు మనకు సమయమున్నది. కాబట్టి ఉన్నతమైన విషయములను మనము సరిగ్గా తాకవలసినయున్నది, మనము ముందుకుసాగిపోవుచుండగా, బైబిలును పఠించువారైనమీకు,పరిశుద్ధాత్ముడు మిగిలిన దానిని మీ హృదయములో యుంచునని నేను నమ్ముచున్నాను.

44. మీకు తెలుసా, ఎలా ఆ భాగములను పాలస్తీనాలో యెహోషువ వాటిని ప్రేరేపణద్వారా వారికి కేటాయించియున్నాడో. మరియు ఆ పితరుల యొక్క హెబ్రీ తల్లులు, వారియొక్క ప్రసవవేదనలో, ఆ బిడ్డలు జన్మించు చున్నప్పుడు, ఆ బిడ్డలను కనుచుండగా, ఆ పితరులు ఈ చివరి దినములలో ఖచ్చితముగా ఎక్కడ స్థిరపడతారో, ఆ తల్లులు ఉచ్చరించియున్నారు.

45. ప్రేరేపణ గూర్చి మాట్లాడండి, ఈ బైబిలు ప్రేరేపించబడినది. ఎంతో చిన్నదైనా, సరిగ్గా ప్రతి చిన్నలేఖనము, ప్రతిది ఎంత విశిష్టమైనదిగా యున్నదో, ఆ గొప్ప చిత్రములో. దానిలోని సమస్తమూ, ప్రతి–ప్రతిమాట ప్రేరేపించబడినది, మరియు దానిమీద ఆత్మలయొక్క గమ్యము వ్రేలాడు చున్నది, కారణము అది అమర్త్యుడైన మరియు నిత్యుడైన దేవుని యొక్క వాక్యమైయున్నది.

46. మరియు ఆ తల్లులు సహితము, ఆ బిడ్డ జన్మించినపుడు, ఆమె (ఆ తల్లులు) వారి స్వరములను ఉచ్చరించిరి, వందల సంవత్సరముల తరువాత, వారు వాగ్దానదేశములో ఎక్కడ యుంటారో వారిని వారి స్థానములో యుంచిరి. మరియు యెహోషువ దానిని ఎరుగకపోయినను, ఇంకనూ అదే ప్రేరేపణ ద్వారా వారు ఎక్కడ యుండవలసియున్నారో అక్కడే వారిని ఖచ్చితముగా యుంచెను.

47. యెహోషువ, భూభాగమును విభజించుచున్నప్పుడు, యూదా యొక్క భాగమును విభజించెను, మీరు భౌగోళికపటము మీద దానిని గ్రహించినట్లైతే, అది భౌగోళికముగా సాధారణ సముద్రమునకు పశ్చిమముగా, ముఖ్యపట్టణమైన యెరుషలేముకు దక్షిణముగా కొన్ని మైళ్ళదూరములో యున్నది. మరియు యూదా గోత్రమువారు వారి యొక్క భాగమును పొందు చున్నప్పుడు, లేక అతని భాగము, ఆ దేశములో అతని యొక్క అధికారమునకు లోబడిన ప్రదేశము అని మనము దానిని పిలుద్దాము, అది వింతగాయున్నది, ఈ చిన్న పట్టణమైన బెత్లెహేము కనీసము సూచించబడలేదు. ఇంకను అది అక్కక యుండియున్నది, కారణము ఆ అబ్రహాము...రిబ్కా ఆ స్థలములో పాతిపెట్టబడియున్నారని నేను నమ్ముతాను. అయితే అది తప్పక ఒకవిధమైన చిన్నగ్రామమై యుంటుంది, కారణము మీరు యెహోషువ 5వ అధ్యాయమును చదివినట్లైతే, అక్కడ యూదా అధికారముక్రింద ఏలుబడిలో, చిన్న గ్రామములు మరియు చిన్నపట్టణములుగాక అక్కడ 115 పెద్ద పట్టణములు ఉదహరించ బడ్డాయి. మరియు బహుశ, అది విభాగించబడినపుడు, ఆ బెత్లెహేము ఎంతో చిన్నదైయున్నది, బహుశ ఒకటి లేక రెండు ఇళ్ళు ఉండవచ్చు, అది కనీసము స్వాస్థ్యములో ఉదహరించబడలేదు. మరియు అది ఎన్నడూ నిజముగా ఎరుగబడినదిగా బయటకు రాలేదని మనము కనుగొంటాము...

48. దానిని కనుగొన్నవ్యక్తి కాలేబు యొక్క కుమారుడు, అతని పేరు సల్మాను, అతడు దానిని కనుగొన్నాడు. అతడు దానికి తండ్రియై యున్నాడని బైబిల్ చెప్పియున్నది, దాని భావము బెత్లెహేమును స్థాపించిన

వాడు ఆయనేయైయున్నాడు. మరొకమాటలో చెప్పాలంటే అతడు ఆ స్థలమునకు కదలివచ్చి ఒకవిధమైన వ్యాపారమును ప్రారంభించియున్నాడు, ఒక వ్యాపారసంబంధముగా, ఒక వ్యాపారమును చేసియున్నాడు, మరియు ఆవిధంగా అది పైకి ఎదిగియున్నది, తరువాత మనము కనుగొనునది ఏమనగా దానికి నిజమైన కారణము, అక్కడ ఉన్న సమస్తదేశములన్నియు ఆ చిన్న భూభాగముపట్ల అసూయపడినాయి; అది దక్షిణముగా, తూర్పుగా కొంచెం మరియు కొంచెము ఏటవాలుగా మునుకోలవలె విస్తరించి ఉంటుంది మరియు అది పాలస్తీనా భూభాగమంతటిలోనే అత్యంత సారవంతమైన స్థలమైయున్నది. అది మొక్కజొన్నకు మరియు గోధుమల పంటకు నడికట్టుగా ఉన్నది. మరియు అక్కడ గొప్ప ఒలీవ తోటలున్నవి, దానిమీద ఆ బెత్లెహేము భాగములో, లేక పాలస్తీనాలో ఆ యూదా సంస్థానము అంతములో అలాంటివన్నీ ఉన్నవి.

49. తరువాత మనము కనుగొనునది ఏమనగా అది వేశ్యయైన రాహాబు యొక్క గృహముగా కూడా మారియున్నది ఇశ్రాయేలు యోర్దాను నది యొక్క సరిహద్దు మీదగా పాలస్తీనాలోనికి దాటినపుడు, వేశ్యయైన రాహాబు యొక్క కథతో మనకు పరిచయమున్నది, ఈ ఉదయమున ఇప్పుడు కొన్ని నిమిషములపాటు ఆమెను మనము చిత్రీకరిద్దాము- ఆమె ఒక యవ్వనస్త్రీగా, ఒక సౌందర్యమైన యవ్వనయువతిగా ఉన్నది, దురదృష్ట వశాత్తు ఆమె యొక్క జీవితములో ఒక అన్యురాలిగా ఒత్తిడిచేయబడి, ఆమె జీవించు చున్న ఆ జీవితములోనికి ఆమె బలాత్కారముగా నెట్టబడి యున్నది మరియు అనేకసార్లు ప్రజలు వారు జీవించుచున్న ఆ జీవితములోనికి వత్తిడి చేయబడతారు.

50. మొన్నటి రాత్రి ఒక జైలుశిక్షను అనుభవించుచున్న ఒక మనిషిని చూచుటకు నేను జైలుయొద్ద యుండియున్నాను. మరియు నేను-నేను తన చేతికి నా చేతిలోనికి తీసిపట్టుకొని అతనితో మాట్లాడియున్నాను. మరియు నేనన్నాను, “అలాటి కార్యమును నీవు ఎలా చేసియున్నావు?” అతడు నా చేతిని పట్టుకొనియుండగా అతడు మాట్లాడుట ప్రారంభించాడు. మరియు అతడు ఏమిచేసియున్నాడో దానిని చేయుటకు అతడు వత్తిడి

చేయబడ్డాడు, నేనన్నాను, "నీవు దానిని చేయుటకు వత్తిడి చేయబడిన కారణమునుబట్టి నీవు దానిని అనుమతించావు నీవు దానిని చేయవలసిన పనిలేదు. నీవు, ఏ మనిషి త్రాగనవసరములేదు". అతడన్నాడు, "నాకై, నేను ఒక ఉద్రిక్తతలో ఉన్నాను. అయితే అక్కడలా ఉండవలసినవసరంలేదు".

51. మరియు ఈ యవ్వన స్త్రీ ఆమె ఇశ్రాయేలును గూర్చి మొదటగా విన్నతరువాత, దేవుడు ప్రార్థనకు జవాబిచ్చుదేవుడైయున్నాడని; ఆయనకు ప్రార్థనచేయుటయేకాక, తిరిగి ఆ ప్రార్థనకు జవాబిచ్చు దేవుడై యున్నాడు; అద్భుతములుచేయు ఒక దేవుడున్నాడనీ, ఆయన సూచక క్రియలు చేస్తాడని, ఆయన సముద్రములను ఎండిపోవునట్లు చేస్తాడనీ, మరియు ఆకాశమునుండి ఆహారమును వర్షింపచేసియున్నాడని, ఆమె విని యున్నప్పుడు ఆమె హృదయము వణుకుట ప్రారంభమైనది మరియు ఆమె యొద్దకు వెళ్ళిన ఆ ఇద్దరు బోధకుల ద్వారా ఆమెతన మొదటి వర్తమానమును విన్నప్పుడు ఆమె తన హృదయమంతటితో ఆ వర్తమానమును అంగీకరించి యున్నది మరియు ఆమె వర్తమానమును అంగీకరించిన కారణమునుబట్టి తనయొక్క ఇంటి భద్రతకొరకు ఒక ఎర్రనిదారమును ఆమె యొక్క కిటీకీకి కట్టినది.

52. నేను తప్పక ఇక్కడ కొంత కలపాలి. మీకు తెలుసా ఆమె అన్య సంఘమునకు మాదిరిగా ఉన్నది? ఆమె ఒక అన్యురాలైయున్నది ఆమె ఒక అన్యసంఘమునకు మాదిరిగా ఉన్నది, వారు వర్తమానమును విన్నప్పుడు మనమందరము ఆత్మసంబంధమైన వ్యభిచారములో ఉండి, పరలోకపు దేవునికి వ్యతిరేఖముగా అన్నిరకములైన చెత్తతో, అన్నిరకములైన సంఘశాఖ లతో, మరియు సంఘములతో ఆత్మసంబంధమైన జారత్వమును జరిగించు చుంటిమి, అయితే అక్కడ ఒక దేవుడు ఇంకనూ జీవించి యున్నాడని మనము విన్నపుడు ఆయన అద్భుతములు చేయగలవాడని మనము విన్నప్పుడు, వెంటనే మనము వర్తమానమును అంగీకరించి యున్నాము.

53. ప్రభువైన యేసురక్తము అక్కడ అన్వయించబడినది, అదే ఎర్రటి దారమును తయారుచేసినది మరియు దానియొక్క వివరణలోనికి వెళ్ళకుండా ఉండుటకు మీకు తెలుసా ఎలా బహిరంగముగా ఆమె ఆ దారమును కిటికీకి కట్టియున్నదో. రక్తము బహిరంగముగా బయటప్రదర్శించబడినది. ఆ విధానములోనే బహిరంగముగా రక్తము తప్పక అన్వయించబడవలసి యున్నది, బయటగోడకు రక్తము వ్రేలాడుటచూపునదేమనగా లోపల ఏదో కార్యము జరిగియున్నదని దాని భావము ఆ విధానములోనే ఈ ఉదయమున ఒక నిజమైన విశ్వాసియూ ఉన్నాడు, బయట ప్రభువైన యేసురక్తము ప్రదర్శించబడియున్నది, అది చూపునదేమనగా లోపల ఏదో సంభవించి యున్నది.

54. మరియు దేవుడు దానిగుండా క్రిందికి చూచునపుడు దేవుని యొక్క ఉగ్రత కుమ్మరించబడి, బూరలు ఊదుట ప్రారంభమైనపుడు, ఒక జ్ఞాపక చిహ్నముగా అక్కడ ఒక ఎర్రని దారము వ్రేలాడియుండుటను దేవుడు చూచెను, రక్తము మీదుగా దాటిపోవుటను అది ఎల్లప్పుడు ఆయనను సంతోషపరచినది. "నేను ఆ రక్తమును చూచినపుడు, నేను మిమ్మును దాటిపోయెదను". ఆయన దానిని చూచియున్నాడు ఆస్థలము కుదిపివేయుట ప్రారంభమైనపుడు పరిశుద్ధాత్ముడు- భూమిని ఉరుములతో వణికించి గోడలను క్రిందికి పడవేసినపుడు, అది 20 అడుగుల మందముగల గోడలు కాని ఆ ఎర్రనితాడు ఎక్కడ వ్రేలాడుచున్నదో, ఒక్కరాయి కూడా దానిమీద పడలేదు. అది ఒక నిజవిశ్వాసికి చూపునదేమనగా అది ఒక నిజదేవునియొక్క కాపుదలయైయున్నది, నీవు ఏస్థితిలో ఉన్నప్పటికీ అది లెక్కకాదు, ఆయన నిన్ను కనుగొనినపుడు నీవు ఎర్రని దారమును కేవలము అంగీకరించినపుడు అది బైబిల్‌గుండా అల్లిక వేయబడుతుంది.

55. తరువాత ఆమె ఇశ్రాయేలీయులలో ఒకతిగా లోనికి తేబడినపుడు, ఆమె ఒక మనిషితో ప్రేమలోపడినది ఆయనే యూదాని ఏలు ఒక రాజకుమారుడైన సైన్యాధిపతి. ఆయన ఇశ్రాయేలు సేనల యొక్క సైన్యాధిపతియైయున్నాడు, ఆయన పేరు సల్మాను. సరిగ్గా రాజైన సొలొమోను వలె. అతడు సైన్యాధిపతియైయుండెను. ఆమె ఆ సైన్యాధిపతితో ఒక గొప్ప

ప్రేమకలాపములో పడినది, అతడు యూదాను ఏలు ఒక యువరాజై యున్నాడు, మరియు చివరిగా ఆమె అతనిని వివాహమాడినది. మరియు ఇశ్రాయేలీయులలో ఆమెకు ఆస్తి నియమించబడినపుడు, ఆమె మరియు ఆమె ప్రియమైన భర్త బెత్లెహేములో నివసించిరి.

56. ఇపుడు అది తెరువబడుటను మీరు చూస్తారు, మీరు చూచుట లేదా? (సంఘము "ఆమెన్" చెప్పియున్నది–ఎడి) చూడండి? ఒక యూదునికి ఆమె ఒక అన్యవధువైయుండి, ఆమె బెత్లెహేములో జీవించుట మనము చూడగా, అది తెరువబడుతూ ఆరంభమగును ఎందుచేత? కారణము అద్భుతములుచేయు దేవునియందు ఆమె విశ్వాసముంచినది. మరియు ఆమె ఎక్కడనుండి వచ్చియున్నదో మనము చూడగా, ఆమె చెడ్డపేరుగల గృహమునుండి, వేశ్యాత్వపుగృహమునుండి ఆమె బయటకు తేబడియున్నది. ఆమె మార్పుచెందుటద్వారా, మరియు దేవునియందలి ఆమె యొక్క తప్పిపోని విశ్వాసమునుబట్టి, ఒక వేశ్యాగృహమునుండి అందమైన బెత్లెహేము గృహమునకు ఆమె తేబడినది. ఎలాటి బేధము!.

57. మనమందరికి అది ఆ మార్గములోనే చేసినది. ఒక అవిశ్వాసపు గృహమునుండి, నిరుత్సాహములనుండి మరియు అనైతిక కార్యములనుండి, మరిము సమస్తమునుండి; క్రీస్తులో ఒక స్థానమునకు మనలను తెచ్చియున్నది, అది ఎంతో రమ్యముగా ఉన్నది. హేళనపూర్వకమైన దానినుండి గంభీరమైన స్థానమునకు వచ్చినది, మన యొక్క మార్పుద్వారా బేధము తెచ్చునది అదియే. మరియు మీరు చూడగలరా, ఆమె యూదా ఇంటిలోని ఒక సైన్యాధి పతియైన రాజకుమారుని వివాహము చేసికొనినది, ఆ సైన్యాధిపతి క్రీస్తునకు ప్రాతినిధ్యము వహించియున్నాడు, ఆయన తనకొరకు ఒక అన్యవధువును తీసుకొనియున్నాడు, ఒక హీనమైన అత్యంతహీనమైలస్థలమునుండి ఆదేశములోని ముఖ్యమైన అతి శ్రేష్ఠమైన స్థలమునకు పైకి తేబడినది, మన వర్తమానములో ముందుకు వెళ్ళుచుండగా దానిని మనము చూస్తాము. అది తప్ప మరి ఏదియు ఆలాగు ఉండదని అది రుజువు చేస్తుంది, వారు ఒక అన్యవధువుకు మాదిరిగా ఉన్నారు.

58. మరియు మనము కనుగొనునదేమనగా, సల్మాను దానిని నిర్మించియునట్లుగా వారు బెత్లెహేములో–ఒక ప్రియమైన గృహమును కలిగి యుండిరి, మరియు అది ఒక గొప్పస్థలముగా సారవంతమైన భూభాగముగా మారియున్నది అక్కడ ఉన్న ఆగొప్ప గోధుమై ఉన్న దేశమును గూర్చి తలంచుట ఎంత రమ్యముగాఉన్నది, అది ప్రపంచమునకు రొట్టెల గృహముగా ఉన్నది. మరియు అది సత్యముయైయున్నది ఆశ్చర్యము కాదు, యేసు అక్కడ జన్మించవలసియుండెను, కారణము ఆయన జీవాహారమై యుండెను అన్నిదేశములు, దేశములన్నియు వారియొక్క మొక్కజొన్న కొరకు మరియు వారియొక్క గోధుమల కొరకు సారవంతమైన ఆ భూములను కలిగియున్న బెత్లెహేమునకు వారు రావలసియుండిరి. మరియు మీరు చూడండి ఆ చిన్న కార్యము, ఇలా చెప్పుచున్నది, "ఓ, అది గోధుమ యొక్క దేశమైయున్నది", ఇంకను దాని భావము వేరుగా ఉన్నది. మీరు చూడండి ఆ అన్యుడైన రాజకుమారుడు, లేక యూదుడైన ఆ రాజకుమారుడు ఆయన స్థిరపడు స్థలముకొరకు ఆయన జీవించుట కొరకు ఆయన యొక్క అన్యవధువును తిరిగి బెత్లెహేము తీసుకొని వెళ్ళుచున్నాడు, అక్కడ సమృద్ధిగా ఆహారమున్నది.

59. ఈ గొప్ప ప్రేమకార్యము ద్వారా మరియు– విశ్వాసమునకు గొప్ప విధేయతద్వారా మనము కనుగొనునదేమనగా, వేశ్యయైన రాహబు ద్వారా, ఆమె సల్మానుకు ఒక కుమారుని కన్నది, మరియు ఆ కుమారుని పేరు బోయజు. మరియు ఇపుడు ఇక్కడ ఈ గొప్ప అనుసంధానములో మరొక గొప్ప కథలోనికి ముడివేయుటను గూర్చి మనము పరిచయమును కలిగియున్నాము, మరియు సల్మాను మరియు వేశ్యయైన రాహబు నుండి బోయజు బెత్లెహేములో పుట్టియున్నాడు.

60. మరియు మనము... కనుగొనునదేమనగా అనేక సంవత్సరముల తరువాత నయోమి ఆదేశమును విడిచిపెట్టి మోయబీయు లతో కాపుర ముండుటకు వెళ్ళినది, మరియు వారక్కడ ఉన్నపుడు చెడుగు వారిని బాధించి యున్నది. ఆమె మిగిలిన తన విశ్వాసులందరితో ఉన్న సహవాసమునుండి బయటకు వెళ్ళిపోయి మరొక దేశములో మరొక

ప్రజమధ్య ఒక వెనుకజారిన స్థితిలో ఆమె తనకుతానుగా సహవాసము చేసినది. మరొకమాటలో ఆమె నిజమైన విశ్వాసుల సంఘమును విడచిపెట్టి కొద్దికాలము లోకములో ఉండుటకు ఒక సామాజిక సంఘములో చేరుటకు వెళ్ళినది, వారు ఏది చేసినా ఫర్వాలేదని చెప్పువాటియందు విశ్వాసముకలిగి యున్నారు. అక్కడ ఆమె తన భర్తను పోగొట్టుకున్నది.

61. అది ప్రతిసారీ ఒక భౌతికమైన మరణముగా ఉండవలసిన పనిలేదు, నీవు ఆయనను ఒక ఆత్మసంబంధమైన మరణముద్వారా నీవు ఆయనను పోగొట్టుకొంటావు, లేక నీ భార్యను పోగొట్టుకుంటావు. మంచి మూలాధారములపై నిలిచియుండుట మంచిది. మిగిలినవారందరు ఎలా కనబడినప్పటికి లెక్కకాదు, వారు ఎంత పెద్దవారైనప్పటికి లెక్కకాదు, వారి సంఘములపై వారు ఎంతచక్కని శిఖరము లను కలిగియున్నప్పటికీ లెక్కకాదు, లేక వారు ఎంత పెద్ద గంటలను కలిగి యున్నప్పటికినీ లెక్కకాదు, నీవు ఎక్కడ రక్తము క్రింద కప్పబడి యున్నావని ఎరిగియుంటావో అక్కడే నీవు నిలిచియుండుట మంచిది. ప్రజల పాపములను ఎక్కడ రక్తము కప్పియున్నదో అక్కడ నీవు నిలిచియుండుట మంచిది మీరు ఒకరినొకరు కోల్పోవచ్చు మరియు వాటన్నిటికంటె ఎక్కువగా ప్రభువైన యేసునే మీరు కోల్పోతారు మరియు దండముతో బయటకు వెళ్ళిపోతారు.

62. తరువాత మనము కనుగొనునదేమనగా ఆమె పిల్లలు చనిపోయారు, ఆమె ఇద్దరు కమారులను పోగొట్టుకున్నది, మరియు ఆమె తిరిగి ఇంటికి ప్రయాణమైనది, కారణము ఆ పట్టణములో ఆ సమయములో అక్కడ ఉజ్జీవపు ఆత్మలేదు.

63. ఓ, కొన్ని నిమిషములపాటు నేనిక్కడ ఆగినట్లైతే బాగుంటుందని భావిస్తాను, ఎలా నేను దానిని పైకి ఏరి తిన్నగా దానిని మీకు చూపించ గలనో! గతించిన ఎన్ని సంఘములు రక్తముక్రింద ఉన్నప్పటికీ లెక్కకాదు. నీవు నిలిచియుండవలసిన స్థలము అదియే, లోపల లేక బయట పైనకానీ లేక క్రిందకానీ, మందముగా ఉన్న లేక పలుచగా ఉన్న అది ఎక్కడ ఉన్నప్పటికీ, రక్తముక్రింద నిలిచియుండుము, అయితే నయోమి ఆపైకి వెళ్ళి మరొక గుంపుతో చేరుట మంచిదని ఆమె తలంచినది కారణము

వారు ఇబ్బందులను కలిగి ఉండిరి ఆత్మసంబంధమైన ఆహారము–ఆహారము అక్కడ లేకుండెను అయితే దేవుడు దానిని పునరుద్ధరిస్తాడు, "నేను దానిని పునరుద్ధరిస్తాను అని ప్రభువు చెప్పియున్నాడు". అది ఎక్కడనుండి వచ్చియున్నదో ఆ పొలములోనే నిలిచియుండుము.

64. కాబట్టి ఆమె తిరిగి ఇంటికి వెళ్ళుటకు ఆశపడుట ప్రారంభ మైనదని మనము కనుగొంటాము, కారణము అక్కడ ఒక గొప్ప ఉజ్జీవము బ్రద్దలైయున్నదని వారు వినియుండిరి. మరియు మీరు గమనించినట్లైతే "యవల కాలములో" నయోమి తిరిగివచ్చినది అని బైబిల్ చెప్పియున్నది, సరిగ్గా పంటకాలములో ఆమె వచ్చియున్నది మరొక మాటలో గొప్ప ఉజ్జీవము జరుగుచున్నప్పుడు, ఆత్మసంబంధముగా దానిని అన్వయించి నట్లైతే ఆ రుతువులో ఆమె సరిగ్గా తిరిగి వచ్చియున్నది. ఏమి మిగిలి యుండలేదు; ఆమెకు ఏమియులేదు.

65. మరియు ఓర్పా ఆమె కుమారుల భార్యలలో ఒకతి, ఆమె దేనిని త్యాగము చేయవలసియున్నదో చూచినది, ఒక అధునాతన సంఘమునకు మాదిరిగా ఉన్నది "నేను అక్కడకు వెళ్ళినట్లైతే నేను నా డాన్సులకు దూరమై పోతాను నేను గొప్ప సమయమును, నా సాంఘీక సమాజములను పోగొట్టు కుంటాను". అప్పుడు ఆమె ఏడ్చి తన అత్తను ముద్దుపెట్టుకొని వెనుకకు తిరిగి వెళ్ళిపోయెను.

66. అయితే ఇక్కడ ఒక చక్కని చిత్రము ఉన్నది అక్కడ రూతు అను పేరుగల ఒకతి ఆమెతో ఉన్నది, ఆమె మరొక కోడలు, మరలా అన్యవధువుకు అది ఒక మాదిరిగా ఉన్నది; ఆమె కూడా అత్తగారిని ముద్దుపెట్టుకొని ఇలా అన్నది, "నేను అన్నిటిని విడిచిపెడతాను. నేను నీతో వస్తాను నీ ప్రజలే నా ప్రజలు, నీ దేవుడే నా దేవుడుగా ఉండునుగాక. నీవు ఎక్కడ చనిపోతే నేను అక్కడనే చనిపోవుదును, నీవెక్కడ సమాధి చేయబడితివో నేను అక్కడే సమాధి చేయబడతాను". అది అంతే, దేవుడు కోరునది అదియే, ఆ సరిహద్దుకాదు, సగము మార్గముకాదు; కానీ ఒక పరిపూర్ణమైన దేవుని యొక్క రాజ్యమునకు ఒక సంపూర్ణమైన సమర్పణయైయున్నది. ఆమె ఆమెను ముద్దుపెట్టుకొని యున్నది.

67. కాబట్టి ఆమెను నిరుత్సాహపరచుటకు నయోమి ఇలా అన్నది, "నీవు నీ ప్రజలయొద్దకు తిరిగి వెళ్ళుటమంచిది, నేను వృద్ధురాలను, మరియు నాలో ఇంకా ఎంతమాత్రము పిల్లలులేరు. మరియు ధర్మశాస్త్రము ఏమైయున్నదనగా ఆమె ఒక కుమారుని కొరకు కనిపెట్టవలసియుండెను. మరియు ఆమె అన్నది, "అలాగైతే నాకు ఏమాత్రము పిల్లలు లేరు. మరియు నేను ఒక భర్తను కలిగి ఒకకుమారుని కలిగియున్నట్లైతే నీవు అతనిని వివాహము చేసుకొనడానికి నీవు చాలా పెద్దదానివైపోతావు, కాబట్టి నీవు నీ ప్రజల యొద్దకు తిరిగి వెళ్ళుము".

68. కాని రూతు అన్నది, "నేను వెనుకకు వెళ్ళను" విశ్వాసము, వేరు పారినది, నాటబడినది! పరిపూర్ణమైన విశ్వాసము రూతు హృదయము లోనికి వచ్చియున్నది. ఆమె అన్నది, "నేను తిన్నగా నీతోనే వస్తున్నాను". మరియు రూతు ఆమెను హత్తుకొనినది, ఆమెలోనే నిలిచియున్నది. "నీవు ఎక్కడ యుండబోవుచున్నావో నేనును అక్కడనే యుండబోవుచున్నాను." ఆ మాట నాకు ఇష్టము.

69. అది ముందుకు వెళుతూయుండగా మనమందరము ఆ కథతో పరిచయమును కలిగియున్నాము, ఈ గొప్ప బోయజు, కోతయజమానియై యున్నాడు, మరియు అతడు నయోమికి రక్తసంబంధియైయున్నాడు. మరియు అతడు రూతును ఆ చిన్నపనిలో కనుగొన్నాడు, ఆమె ఏరగలిగే ప్రతిచిన్న పరకను ఏరుచూ, గోధుమలు కలిగిన వాటినుండి పరిగెను ఏరు కొనుచున్నది, ఆమె వాటిని పట్టుకొనియున్నది, కారణము, అవి ఆమెకు జీవమైయున్నాయి. బోయజు కోతయజమానుడైయున్నందున, అతడు కోయు వారితో అప్పుడప్పుడు కొన్నిపిడికెళ్ళు ఆమె కొరకు విడిచిపెట్టమని చెప్పెను. మరియు సంతోషముతో ఆమె వాటిని పరిగె ఏరుకొనుచుండెను. మరియు ఆమె ఆ దినమున గొప్పగా వాటిని తన కొంగునిండుగా వాటిని కాడల నుండి ఏరుకొన్నది. కోతయజమానియైన బోయజు, బయటకువచ్చి, రూతు వైపుచూసినపుడు, ఆమె యొక్క నమ్మకత్వమును చూసినపుడు, అతడు ఆమెతో ప్రేమలోపడెను.

70. గమనించండి, బోయజు క్రీస్తుకు మాదిరిగాయున్నాడు. అతడు ఎక్కడయుండియున్నాడు? బెత్లెహేము. రూతు ఎక్కడకు వచ్చియున్నది? బెత్లెహేము. ఆమె ఎక్కడ పరిగె ఏరుకొనుచున్నది? బెత్లెహేము. ఇక్కడ దీనికి యున్న ఆత్మసంబంధమైన ఆ ప్రాముఖ్యతలన్నిటిని చూడండి, మరియు సంభవించబోవుచున్న ఈ గొప్పదృశ్యము యొక్క మునుపటి వృత్తాంతమును చూడండి? దేవుడు, ఆదినుండియే దానిని ఎరిగియున్నాడు!.

71. ఆమె తప్పక ఏమిచేయవలసియున్నదో, ఆమె తన అత్తగారిని ప్రశ్నించుట ప్రారంభించెను, మరియు, చివరిగా, రూతు బోయజును వివాహము చేసికొన్నది. ఒక అన్యురాలు తిరిగి ఒక రాజకుమారుని యూదాలో వివాహము చేసికొన్నది, మరియు ఆమె బెత్లెహేములో స్థిరపడినది.

"ఓ, నీవు, అల్పమైన బెత్లెహేమువు, పాలస్తీనాలోని ముఖ్యమైన పట్టణములన్నిటిలో నీవు అల్పమైనదానవుకావు? అయితే ఆయన కుమారుడు అక్కడ జన్మించుటకు, పురుతానకాలము మొదలుకొని శాశ్వతకాలము, అది దేవునిని సంతోషపరచినది".

72. ఆయన అన్ని సంగతులను ఎరిగియున్నాడు. మరియు ఆయన దానిని తిన్నగా సరిగ్గా పనిచేయునట్లు చేయును. మరియు అక్కడ రూతు బోయజును వివాహము చేసికొన్నది. రూతు మరియు బోయజు వివాహము చేసికొన్నప్పుడు...ఆ గొప్ప కథలోనికి వెళ్ళుటకు మనకు సమయమున్నట్లైతే బాగుంటుంది, రూతు మరియు బోయజు వివాహము చేసికొన్నప్పుడు అది అన్ని యుగములలోకంటె అతిగొప్ప ప్రేమదృశ్యమైయున్నది. మీకు గుర్తున్నదా?.

ఇక్కడ ఒక్కనిమిషము మనకు ఆగుదాము. సరిగ్గా దానిగుండా దాటిపోవుట ఎంతోమంచిది!

73. రూతు ఒక అన్యురాలు. అన్యులకు ఏవిధమైన స్వాస్థ్యము లేనట్లుగా, ఆమెకు కూడా యూదునితో ఏ స్వాస్థ్యమును లేదు. కాబట్టి, నయోమి నిజానికి దానిని స్వతంత్రించుకోవాలి. కాబట్టి, ఆమె తన యొక్క మొదటి ఆస్తినంతయూ పోగొట్టుకొనినది. ఆమె వస్తువులన్నియూ బహిరంగ

వేలములో వేలము వేయబడినవి. అందుచేత, ఆమె బహిష్కరించబడినదై, దూరముగా వెళ్ళిపోయినది.

74. ఇప్పుడు ఆమె తిరిగివచ్చినపుడు, అక్కడ ఎన్నడైనా ఆమె పోగొట్టు కొనినస్వాస్థమును విడిపించు ఒకేఒక వ్యక్తి అక్కడయున్నాడు, అక్కడే తిన్నగా ఆమె తరువాత రక్తసంబంధి. మరియు బోయజు దానిని ఎరిగి యుండెను, కాబట్టి అతడు ఒక మార్గముగుండాపనిచేసి, ఈ అన్యబాలికను తన భార్యగా పొందవలసియుండెను. అతడు ఏమిచేయవలసియుండెను. నయోమి యొక్క స్థిరాస్తినంతయూ అతడు కొనవలసియుండెను, ఈ స్థిరాస్థి లోనికి వెళ్ళుటకుగాను, అది నయోమి స్థిరాస్థిలో రూతు ఒక భాగమై యుండెను. మరియు దానిని కొనగలిగే ఒకేఒక వ్యక్తి ఎవరనగా, అతడు ఒక సమీపబంధువైయుండాలి, దగ్గర రక్తసంబంధి. అది విమోచనా నియమమైయుండెను.

75. మరియు క్రీస్తు ఎన్నడైనా వెనుకకు జారిన ఇశ్రాయేలు యొక్క స్థిరాస్థినికొను ఒకేమార్గమేమనగా, అతనికి ఒక రక్తసంబంధిగా మారుటయే. దేవుడు మానవాళిని రక్షించగలిగే ఒకే ఒక మార్గమేమనగా దేవుడే స్వయంగా శరీరధారియైయుండవలసియుండెను. మరియు యేసు మానవాళికి రక్త సంబంధిగా (సమీపబంధువు) మారిన దేవుడైయున్నాడు, ఆయన ఇమ్మాను యేలైయుండెను ఆయన మనకు రక్తసంబంధిగా మారెను ఆయన దేవదూతల యొక్క పోలికను ధరించలేదుకానీ ఒక దాసుని స్వరూపమును ధరించి పాదములు కడిగి జీవించెను. నక్కలకు బొరియలున్నవి ఆకాశ పక్షులకు గూళ్ళు ఉన్నవి అయితే ఆయన తలవాల్చుకొనుటకు సహితము ఒక స్థలము లేకుండా ఉండెను. ఆయన భుజించాడు, ఆయన నీరు త్రాగాడు, ఆయన– ఆయన ఏడ్చియున్నాడు, మిగిలిన మనుష్యులవలె ఆయన నవ్వి యున్నాడు, మరియు ఆయన దేవుడైయున్నాడు, ఒక ప్రవక్తకాదు, ఆయన దేవుడై యుండెను. కారణము నశించిన మానవాళిని రక్షించుటకుగాను ఆయన మన రక్తసంబంధిగా మారవలసియుండెను. కాబట్టి, బోయాజు, ఈగొప్ప మాదిరిలో బెత్లెహేమునొద్ద; మానవాళికి రక్తసంబంధిగా ఉండ వలసి ఎక్కడ జన్మించియుండెనో చూడండి.

76. మరియు తరువాత ఈ గొప్ప బోయాజు విమోచన చేసినపుడు ఆమె పోగొట్టుకున్న స్థిరాస్థినంతయు విమోచించియున్నానని చూపుటకు ఆయన ఒక బహిరంగసాక్ష్యమును ఇవ్వవలసియుండెను, కాబట్టి అతడు బెత్లెహేము యొక్క గవిని యొద్దకు వెళ్ళి, మరలా అదే ఆ చిన్న పట్టణము, మరియు అతడు ఆ పట్టణములోని పెద్దలను పిలిచి ఆదినమున వారందరికి తెలియబడునట్లుగా నయోమిపోగొట్టుకున్నదంతయూ అతడు తిరిగివెనుకకు, తెచ్చెను, అతడు సమస్తమును తిరిగికొనెను మరియు అతడు తన చెప్పుతీసి ప్రజలముందు దానిని పైకి విసిరి ఒక గురుతుగా దానిని చూపెను. “ఎవరైనను ఏదైనను ఒక కారణమును చెప్పవలసియున్నట్లైతే ఇప్పుడే చెప్పండి కారణము ఆమె పోగొట్టుకొన్న సమస్తమును నేను తిరిగి విమోచించి యున్నానని చెప్పుటకు ఇది ఒక జ్ఞాపకపు చిహ్నమైయున్నది”.

77. ఓ, ప్రభువు నామము స్తుతించబడునుగాక! మరియు మన రక్తసంబంధియైన నజరేతువాడగు యేసు వచ్చినపుడు ఆయన బెత్లెహేములో పుట్టెను. ఆయన గొల్గొతా శిఖరముపై నిలబడి ఆకాశమునకు భూమికి మధ్య పైకి లేపబడినవాడై మానవాళి పతనములో పోగొట్టుకున్న సమస్తమును తిరిగి విమోచించినట్లు ఒక జ్ఞాపకసూచనను ఆయన చూపెను. ఎన్నడైనా మనుష్యులు ఎలా దైవికస్వస్థతను, ఆయన శక్తులను, ప్రభువైన యేసు యొక్క పునరుత్థానమును, ఆయన బహిరంగ సూచనగా కల్వరినొద్ద దానిని చూపినపుడు ఎలా వారు కాదనగలరు, అదేమనగా, “నేను సమస్తమానవాళిని వారు ఎన్నడైనా పోగొట్టుకున్నసమస్తమును నేను విమోచించియున్నాను”? పతనములో మనము పోగొట్టుకున్న సమస్తమును, మన ఆత్మను ఆయన విమోచించెను, మన శరీరమును ఆయన విమోచించెను, మన రక్తసంబంధి యైన విమోచకుడు ముందుకు వచ్చి మరియు శరీరధారియై మన మధ్య నివసించాడు మరియు గురుతును ప్రతిపాదిస్తూ ఇలా అన్నాడు, “అది సమాప్తమైయున్నది”. ఏది సమాప్తమైయున్నది? సమస్తము సమాప్తమై యున్నది. మనము తిన్నగా మన స్వాస్థ్యములోనికి నడిచివెళ్ళుచున్నాము, దినములు ముందుకు వెళ్ళుచుండగా మనము దగ్గరగా మరియు ఇంకా దగ్గరగా మనము నడుచుచున్నాడు.

78. బోయాజు మరియు నయోమి...వారికి వివాహమైన తరువాత కొంతకాలానికి వారు ఒక కుమారుని కన్నారు, అతడు వంశావళికి ఎక్కువగా జతచేయబడ్డాడు, మరియు అతడు ఓబేదుయై యున్నాడు మరియు అతడు ఒక కుమారుని కనెను, అతడే యెష్షయి, మరియు యెష్షయి ఎనిమిదిమంది కుమారులను కలిగియుండెను.

79. గొప్పప్రవక్తయైన సమూయేలు సీసాలో నూనెతీసుకొని ఆగొప్ప ప్రవక్త; యెష్షయి ఇంటికి వెళ్ళి ఇలా అన్నాడు, "నా ప్రజలను ఏలుటకు మరియు వారికి సేవచేయుటకు దేవుడు నీ కుమారులలో ఒకనిని ఎన్నుకొని యున్నాడు". ఆ బయట వెనుక పొలములో ఒక చిన్న గొర్రెలదొడ్డిలో ఒక చిన్న ఎర్రనివాడైన, గజిబిజిగా కనబడుచున్న ఒక బాలుడు బయటకు తేబడి యున్నాడు, అతడే దావీదు. పెద్దవానినుండి అతడు కడసారివాడై యున్నాడు. మరియు సమూయేలు అక్కడ నిలబడియున్న తన సహోదరు లందరి సముఖములో అభిషేకపు తైలమును అతనిపై కుమ్మరించెను, మరియు దేవుడతనిని రాజుగా అభిషేకించియున్నాడని రుజువుచేసెను. అది ఎక్కడ జరిగియుండెను? బెత్లెహేములో. సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమ! ఆశ్చర్యం కాదు, బెత్లెహేములో అతడు రాజుగా అభిషేకించబడెను.

80. మరియు దావీదు జన్మించిన స్థలముకూడా బెత్లెహేముయై యుండెను, అందుచేత ఆయన యొక్క అతిగొప్పకుమారుడైన యేసు కూడా బెత్లెహేములోనే జన్మించవలసియుండెను, కారణము అవి ఎంతో దగ్గరగా ఉన్న ఒక అల్లికయైయున్నది, ఇద్దరిమధ్య, ఆయన తండ్రి మరియు కుమారుని మధ్య, ఆయన ఈ గొప్పకుమారుడైన వ్యక్తి కేవలము కుమారుడు మాత్రమే కాక ఆయన దావీదుకు వేరు మరియు చిగురైయుండెను ఆయన దావీదుకు ముందే ఉండియున్నవాడు. ఆయన దావీదు తరువాత కూడా ఉన్నాడు. ఆయన శాశ్వితకాలమునుండి శాశ్వతకాలము వరకు ముందుకు ఉన్నవాడైతే శరీరానుసారముగా ఈ కార్యములన్నియూ నెరవేరవలసి యున్నది, ఆయన దావీదు యొక్క కుమారుడైయుండెను, అనేక సంవత్స రముల తరువాత ఇదే బెత్లెహేములో ఈ చిన్న విసర్జించబడిన పట్టణములో ఆయన జన్మించ వలసియున్నది.

81. అయితే సమయమంతటిగుండా మీరు దానిని గమనించారా? ఎవరు అర్థము చేసుకోనట్లుగా ఉన్నా ఒక బలమైన మర్మముగా ఒక గొప్ప మర్మముగా అది అక్కడ పనిచేయుచుండెను. మరియు ఈ దినమును కూడా దేవుని యొద్ద బెత్లెహేములో అది కూడా ఆలాగుననే ఉన్నది. ఎవరు గ్రహించ నట్లుగా కనబడుచున్న అది అక్కడ మర్మమైన గురుతుగా పనిచేయుచున్నది. అది ప్రజలయొక్క తలల మీదుగా వెళ్ళు ఒక కార్యమైయున్నది ఏమిజరిగినా ఏమిచెప్పబడినా వారు దానిని గ్రహించలేనట్లుగా కనబడుచున్నది. మరియు మర్మయుక్తముగా జరిగిన కార్యములలోని ఆ భాగమును ప్రజలుచూచి ఇలా అంటారు ఓ, "మంచిది అది బాగానే ఉన్నదని నేను ఊహిస్తాను", అని వారు ముందుకు వెళ్ళిపోతారు. అయితే వారు దానిని గ్రహించలేదు, వారు దానిని పట్టుకొనలేరు. వారు దానిని అర్థము చేసుకొనలేరు. యూదా లోని బెత్లెహేములో దేవుడు దానినే చేయుచుండెను ఈ చిన్న చిన్న కార్యముల ద్వారా ఆయన పనిచేస్తూ చివరకు అది ఒక పెద్ద తలగా వచ్చుటకు ఆయన పనిచేసియున్నాడు.

82. దావీదు, ఓ, చిన్న బాలుడుగా ఉండి అతడు అభిషేకించ బడినపుడు అతడు చూచుటకు ఒక ఎర్రనివాడుగా ఉండెను, అయితే అతనిలో ఏదో నిజమైనది దేవుని కొరకు అతడు తప్పక కలిగియుండెను. అక్కడ అతడు ఒక చిన్నకుర్రవాడు, కుటుంబములోనే అతిచిన్నవాడు, మిగిలిన కుర్రవాళ్ళందరు గొప్ప పెద్ద చక్కని మనుష్యులుగా మంచిబట్టలు ధరించి వారి తలలమీద కిరీటములు పెట్టుకొని చక్కగా కనబడుచున్నారు అయితే దేవుడు ఏమి చూస్తాడో ఆయన అక్కడ చూపియున్నాడు; ఆయన బయట వేషమును చూడడు, కాని మనిషి యొక్క అంతరంగమును చూస్తాడు ఆయన అతని హృదయమువైపు చూచియున్నాడు. దావీదు హృదయములో ఏమియున్నదో ఆయన ఎరిగియుండెను. ఒక కిరీటము అతనిపై ఎలా కనపడునో అది లెక్కకాదు ఆయన ఒక మనిషిని కనుగొనుచున్నాడు, తన చిత్తాను సారమైన మనిషిని ఆయన ఎరిగియుండెను. అనగా, ఆయన హృదయాను సారుడైనవ్యక్తిగా దావీదు ఉండగోరుచున్నాడు ఆ కారణమును బట్టియే అభిషేకపు తైలమును ఆయన దావీదుపై పోయు చుండెను. దావీదు అనగా భావము "ప్రియమైనవాడు".

83. మరియు అనేక సంవత్సరముల తరువాత మన ప్రియుడైన యేసులో అది ఎంతోచక్కగా ప్రాతినిధ్యం వహించియున్నది; ఆయన దావీదు కుమారుడు, వాగ్ధానము చేయబడిన కార్యములన్నిటిని ఆయన వచ్చి నెరవేర్చ వలసియుండెను ఇదంతయు ఈ చిన్న పట్టణమైన బెత్లెహేములో సంభవించి యున్నది మరియు అదే చిన్న యూదయకొండమీద దావీదు తన గొర్రెల మందను కాచియుండెను, మరియు అనేక సంవత్సరముల తరువాత ఆ యూదయకొండల మీద కనబడుచున్న బెత్లెహేము మీదే దేవునిదూతలు వారి యొక్క మొదటి క్రిస్మస్‌గీతమును ఆయనకు పాడిరి. మొదట క్రిస్మస్‌గీతము, "దావీదు పట్టణములో నేడు రక్షకుడైన క్రీస్తు మీకొరకు పుట్టియున్నాడు యెరుషలేము అయిన ఆ పెద్దసంఘములో ఆ పాట పాడలేదు; లేక అది గిల్గాలులో కాదు; లేక అది షిలోహులో కాదు, అక్కడ వారు ఎల్లప్పుడు శాఖసంబంధమైన మతసంబంధమైన ఆరాధనలు కలిగియుండిరి. కాని వారాపాటను బెత్లెహేములోనే పాడిరి. అక్కడే దేవుని యొక్క ఆత్మ మర్మమైన రీతిలో కదులుచూ ఒక దానిని ముందుకు తెచ్చుచుండెను. అది అక్కడే యై ఉండెను.

84. అది అక్కడకే క్రీస్తు రావలసియుండెను. అది అక్కడేయై యుండెను. తిన్నగా అక్కడే ఆచిన్న పట్టణములోనే ఒక రాజు పుట్టిన, ఆ కన్యకయైనతల్లి తల తొలిచూలు కుమారునికి జన్మనిచ్చియున్నది. అది ఆయన తలదాచిన స్థలమైయున్నది, ఆచిన్నకోటలో రాజులకురాజు మరియు ప్రభువులకు ప్రభువు తలదాల్చెను. అక్కడకు సమూయేలు అభిషేకపు తైలమును క్రుమ్మరించుటకు వచ్చుటయేగాక, దేవుడు ఆయన మీద, దేవుడు లోకముమీద ప్రభువైన క్రీస్తును క్రుమ్మరించెను. దేవునిదూతలు ఆయన రాకడను రాజదూతలుగా ప్రకటించినవి, రాజైనదావీదుకు ఎన్నో సంవత్సరముల తరువాత వచ్చిన ఆయనకు ఆ కొండ ప్రక్కన గొర్రెల కాపరులకు పాటలు పాడినవి. దేవునియొక్క మర్మమును చూడండి, అది ఎంత గొప్పదైయున్నదో?

85. ఆ గొప్ప గోధుమలుపండు కేంద్రములో ఆయన జన్మించెను, అవి, గోధుమలు ముందుకు వచ్చునపుడు, అవి జీవమునకు ముఖ్యమైన

ఆధారములైయున్నవి. మరియు ఆయన జీవాహారమైయుండెను. "జీవాహార మును నేనే. నా శరీరము తిని నా రక్తమును త్రాగువాడు నిత్య జీవముగలవాడు, అతడు తీర్పులోనికి రాక మరణము నుండి జీవములోనికి దాటియున్నాడు, అతడు ఎన్నడూ చనిపోడు".

86. బెత్లెహేము. బేతెలు అనుపేరు, బెత్, బెత్, హెబ్రీ భాషలో బెత్ అనగా భావము **(B-e-t-h)** "ఇల్లు". **E-L** ఎల్ అనగా దానికి నిలబడునది ఎలోహిం **(Elohim),** దానియొక్క సంకేతాక్షరము. ఎలోహిం అనగా భావము "దేవుడు". **(B-e-t-h),** బెత్; **E-L, E-L** అనగా ఎలోహింయై యున్నది, అనగా దేవుడు, దేవుని యొక్క ఇల్లు, అక్కడే జీవాహారము యుంచబడి యున్నది. **E-L- he-m,** దానిని ముగిస్తుంది. మీ **L** (ఎల్) ను తిరిగి (ఇ) తో తీసుకొనిరండి, దాని భావము "ఒక జీవపురొట్టె", హెబ్రీభాషలో **b-e-t-h** అనగా ఇల్లు, **E-L** అనగా దేవుడు, ఎలోహిం సంకేతాక్షరము. తరువాత **E-l he-m** అనగా "రొట్టె" యై యున్నది. ఆయన ఏమైయున్నాడు? "దేవుని రొట్టెల ఇల్లు", బెత్ అనగా ఇల్లు, ఎలోహిం అనగా దేవుడు; **E-L he-m** అనగా రొట్టె. "దేవుని రొట్టెల ఇల్లు", దాని భావము బెత్లెహేము.

87. అక్కడగాక మరి ఏ స్థలములో ఆయన పుట్టగలడు? అయితే అది ఆ ప్రవక్తకుతప్ప ప్రతిఒక్కరికి మరుగుపర్చబడినది, అతడన్నాడు, "ఆయన బెత్లెహేములో నుండి వస్తాడు", వారు యెరుషలేములో చూచు చుండిరి, షిలోహు వంటి పెద్దస్థలములన్నిటిలో వారు చూచుచుండిరి. వారు ప్రతిస్థలములో చూచుచుండిరి. అయితే ఆయన బెత్లెహేము నుండి వస్తాడు, కారణము అది జీవమునకు దేవుని రొట్టెల ఇల్లుయైయున్నది, ఆయన దేవుని యొక్క రొట్టెలగంపయైయున్నాడు, లోకమునకు, ఆయన అక్కడ యుండి యున్నాడు, బెత్లెహేములో జన్మించియున్నాడు. ఆయన ఏ స్థలము లోనూ జన్మించలేదు.

88. ఆయన తప్పక ఎందుకు బెత్లెహేములో జన్మించవలసియున్నదని ఈ వారములో దానికి సంబంధించిన అనేక ఆత్మసంబంధమైన వివిధమైన

అంశములను గూర్చి నేను చదువుచున్నప్పుడు, అక్కడ ఎన్నో గొప్ప కార్యములున్నవి. నేను ఈ చిన్న స్థలములను తాకినపుడు, పరిశుద్ధాత్ముడు నన్ను ఎత్తుకొని పోయెను. మరియు నేను ఇలా అన్నాను, "ఓ దేవా, అది చాలును. నేను ఇప్పుడు దానిని చూస్తాను".

89. ఆయన బెత్లెహేములో తప్ప మరి ఎక్కడను జన్మించలేదు. అది ఆ దేశము యొక్క జీవాహారమైయున్నది. అక్కడనుండి వచ్చిన ఇశ్రాయేలు వారందరికి అది జీవాహారమైయున్నది. మరియు పరలోకమునుండి దిగి వచ్చిన జీవాహారము ఆయనే, ఆత్మసంబంధమైన మన్నా; బెత్లెహేము నుండి రావలసియుండెను, జీవాహారము బాట, జీవాహారము యుండేస్థలము బెత్లెహేము, రొట్టెను తయారుచేయు స్థలము. ఇప్పుడు, యేసు జీవాహారమై యున్నందున, "ఒకడు దీనిని తినినయెడల, అతడు ఎన్నడూ చనిపోడు".

90. మరొక గొప్ప సంఘటనను నేను ఇక్కడ ఎత్తిచూపుటను నేను మర్చిపోలేను, అదేమనగా, దావీదు ఒక పారిపోయినవాడిగా యుండి యున్నప్పుడు, దావీదు బహు సంకట సమయములో యుండియున్నాడు. అతడు ఇదివరకే అభిషేకించబడియున్నాడు. అతడు ఏమైయుండబోవు చున్నాడో అతడు ఎరిగియుండెను. దేవుడు ఆరీతిగా చెప్పియున్నాడు. మరియు ఇంకనూ అతడు ద్వేషించబడ్డాడు. అతడు రెండు గొప్పలోతైన నిప్పుల మధ్య అతడు నిలబడియున్నాడు. ఫిలిస్తీయులు ఒకవైపున అతనిని వెదుకుచున్నారు; ఇక్కడ మరొకవైపున సౌలు అతనిని వెదుకుచున్నాడు. మరియు అతడు ఒక రాజ్యములేనివాడుగా యుండియున్నాడు.

91. సరిగ్గా సంఘము ఈ దినమున నిలబడియున్నట్లుగా, నిజమైన సజీవుడైన జీవించుచున్న దేవుని సంఘము ఏ శాఖలేకుండా లేక మరేదియు లేకుండా నిలబడియున్నట్లుగానే అతడు నిలబడియున్నాడు (తె॥త॥దారుడు). ఆమె ఒంటరిగా నిలబడియున్నది. కాని, ఇంకనూ, ఆమెపై అభిషేకము క్రుమ్మరించబడియున్నది. ఆమె ఏమైయున్నదో ఆమె ఎరిగియున్నది.

92. లోకములో ఎన్నడైనా అది ఎలా నెరవేరుతుంది, దయ్యము రెండువైపులా యున్నది, దావీదువైపు తరుముచున్నది? అతడు అరణ్యము లోని రహస్యస్థావరాలలో మరియు గుహలలో అతడు ఆశ్రయమునుపొంది యున్నాడు, అతనివలె నమ్మునటువంటి కొద్దిమందితో, ఒక చిన్న నమ్మక

మైన యోధులగుంపుతో అతడు దాగుకొనుటకు ప్రయత్నము చేయుచున్నాడు. అయితే అతడే రాజు అవుతాడని ఆ మనుషులు నమ్మియున్నారు.

93. ఈరోజున విశ్వాసులును ఆలాగుననే యున్నారు, ఒకచోటనుండి మరొక చోటుకు దాగుకొనినవారివలెయున్నారు, అయితే ఇంకనూ ఎవరు రాజు కాబోవుచున్నారో వారు ఎరిగియున్నారు. ఎవరు అధ్యక్షుడు కాబోవు చున్నారో నేను లెక్కచేయను. ఆయన వచ్చుచున్నాడని మనకు తెలుసు. సైన్సు అనుచున్నది, "వారు ఒక మనిషిని నిర్మించగలరు. వారు దానిని చేయగలరు. మరియు వారు ఒక కుందేలును తీసుకొని, మరియు దాని పిప్పొడిని తీసుకొని మరొక కుందేలును వారు ఆవిధముగా చేయగలరు", అని దేవుని వాక్యమును తప్పు అనిచెప్పుటకు వారు ప్రయత్నించుచుండగా", వారు దానిని అధిగమించి దానిని చెప్పుటకు ప్రయత్నించుచుండగా, వారు ఇదివరకు చూచినదానికంటె ఇంకదూరము చూస్తున్నారు. ఇంకనూ, అక్కడ ఒక దేవునిని నమ్ముప్రజలు యున్నారు, వారు ఇదివరకు ఎన్నడైనా చేసినట్లుగానే దానిని తట్టుచున్నారు. ఏది వచ్చినప్పటికి మరియు ఏది వెళ్ళినప్పటికిలెక్కకాదు, వారు ఇంకనూ దేవునియందు విశ్వాసముంచి యున్నారు. దేవుడే సరియైయున్నాడు. వారు దేవునియొక్క మారని హస్తము లను పట్టుకొనియున్నారు. యుద్ధము మధ్యలో, కన్నీళ్ళ మధ్యలో, రోగము మరియు మరణము మధ్యలో, మరియు సమస్తము, మధ్యలో, వారు ఇంకనూ మారని దేవుని హస్తములను పట్టుకొనియున్నారు. ఆయన వచ్చుచున్న రాజు అనివారు ఎరిగియున్నారు.

94. ఈ దినమున, ప్రజలు వారినిచూసి ఎగతాళి చేస్తారు, వారిని పరిశుద్ధ రోలర్లు అని, వారు కోరిన సమస్తముతో వారిని పిలుస్తారు. అయితే ఆ దేవుని యొక్క యోధులు వారి విధినిర్వహణ కొయ్యనొద్ద నమ్మకముగా యుంటారు. "స్వస్థపరిచేగుంపు", అని మరియు "ఒక మూఢులగుంపు", అని పిలిచినప్పటికి లేక వారు ఏమని పిలిచినప్పటికి లెక్కకాదు. వారు రాజునే అంటిపెట్టుకొనియుంటారు. ఆయన అధికారముతో వచ్చుచున్నాడని వారికి తెలుసు. వాళ్ళు ఆయన నామమును వ్యర్థముగా పలికినప్పటికి, వారిని వెక్కిరించి మరియు తమాషాచేసినప్పటికి, ఆయనను నమ్మినవారిని "బహిష్కరించబడినవారు, వీపులు కడుగబడినగుంపు", అని వారిని పిలిచి

నప్పటికి అది వారిని రవ్వంత కూడా బాధించదు. వారు వారి విధినిర్వహణ కొయ్యి దగ్గర నమ్మకముగా నిలిచియుంటారు.

95. దావీదుతోయున్న యోధులు తిన్నగా వారు దావీదుతో నిలబడి యున్నారు. ఒక ఫిలిష్తీయుడు లేచి యుద్ధముచేయవలసియున్ననూ, అతడు ఎవరైయున్నప్పటికి, వారు అతనికి ప్రతివైపుయుండి అట్టివారిని ఏరి వేయుటకు సిద్ధముగాయున్నారు (తెII తII దారుడు) దీనుడైన దావీదు, తన మనస్సులో, అంతా తబ్బిబ్బుయైపోయాడు; అతడు అనుకొనుచున్నాడు, "ప్రభువా, అది ఎలా జరుగుతుంది?"

96. మీకు తెలుసా, నాయకులు ఎలాటి కార్యములగుండా వెళ్ళు చున్నారో, సంఘమునకు తెలియదు. దేవుని యొక్క వాగ్ధానములు వాగ్ధానము చేయబడియున్నవని మీరు తలంచినపుడు, అలాగైతే ఎందుకు అవి నెరవేరవు? వారు వాటిని సంఘమునకు చెప్పరు, వారు సహవాసము చేయుచున్నవారితో వాటిని చెప్పరు, అయితే అక్కడ ఒక నిజమైన నాయకుని యొక్క హృదయములో ఎన్నో నిరుత్సాహములున్నాయి.

97. దావీదు అక్కడ కూర్చొనియున్నాడు, అతని-అతని గొంతు ఎండిపోవుచుండెను. అది వేసవి మధ్యకాలములో యై యున్నది. దావీదు మరియు సౌలు మధ్య బేధమునుబట్టి ఫిలిష్తీయులు దానిని అవకాశముగా తీసుకొనిరి. మరియు ప్రతి స్థలములో సౌలు దావీదుకొరకు వెదుకుచుండెను. మరియు ఫిలిస్తీయులు కూడా అతని కొరకు వెదుకుచుండిరి, మరియు తరువాత ఇశ్రాయేలీయుల కొరకును ఫిలిష్తీయులు వెదుకుచుండిరి. ఒక గందరగోళముగాయున్న సమయమును గూర్చి మాట్లాడండి? ఇప్పుడు యున్నట్లుగానే అది సరిగ్గాయున్నది. ఈ చిన్న స్థలములో దావీదు ఆశ్రయమును పొందాడు, ఈ చిన్న స్థావరములో, అతడు వెళ్ళగలిగే ప్రతి దానిలోనికి వెళ్ళాడు, ఆచిన్న రహశ్యస్థావరాలను అతడు మరుగుగా చేసికొని యున్నాడు. ఆ ఎండవేళలో అతడు ఆ కొండపైకెక్కి మంచి ఎండాకాలము మధ్యలో, ఆ వేడి ఎంతో తీవ్రముగా యుండెను, అతని గొంతు మాడిపోవు చున్నది, అతని హృదయములో నిరాశలు మరియు భయములు, మరియు తిరుగులాడుచున్నాడు. "ఓ, దేవా, అది ఎందుకు ఇలాయున్నది? నీవు ఆ

అభిషేకమును నామీద క్రుమ్మరించియున్నావు, నన్ను నేను ఎన్నికచేసి కొన్నందువల్ల కాదు, కాని నీవు నన్ను ఎన్నుకొన్నావు. అదిగో ఆ గొర్రెలు కాయు పనినుండి నీవు ఎందుకు నన్ను పిలిచావు, మరియు ఇది ఇస్తానని నీ ప్రజలకు సేవచేయాలని నాకు చెప్పావు, ప్రతిచోట, నీవు నన్ను నిప్పుల మధ్య యుంచావు? అది అతని హృదయముగుండా వెళ్ళు చుండెను.

98. అతడు ఆ కొండ మీద కూర్చొని క్రిందకు చూశాడు. మరియు ఫిలిష్తీయులు తిన్నగా బెత్లెహేములోనికి వచ్చి దానిని ముట్టడివేసియున్నారు, అది అతని చిన్నగృహము. అప్పుడు, అతని యొక్క చిన్న పట్టణము శత్రువు యొక్క ఆధీనములో వారి పాలనక్రింద యున్నది. అంతమాత్రమేకాదు, అతని సొంత తండ్రి ఇల్లు, యెష్షయిగృహము, ఫిలిష్తీయులక్రింద దాస్యములో యున్నది. అక్కడ అతని సొంతదేశము, అతని సొంతసంఘము, అతనికి వ్యతిరేఖముగా యున్నది. ఇక్కడ శత్రువుతో అతడు పోరాడుచున్నాడు. ఇక్కడ అతడు సంఘప్రజలతో పోరాడుచున్నాడు. అతడు దానిని చేయుటకు వత్తిడి చేయబడ్డాడు.

99. అనేకసార్లు మనము, ఒకనిజమైన ఆత్మసంబంధమైనసేవకుడు, మనము చేయకూడని కార్యములు చేయుటకు, మనము చెప్పకూడని సంగతులు చెప్పుటకు మనము వత్తిడి చేయబడతాము, అయితే అతడు దానిని చేయుటకు వత్తిడి చేయబడ్డాడు. అతడు తన పక్షమునవహించి మరియు అతని రంగులను చూపవలసియున్నది. "ప్రభువు యొక్క తిరస్క రించబడిన కొద్దిమందితో నేను నా మార్గమును తీసుకొంటాను.

100. కాబట్టి ఆ ఎండరోజు అతడు అక్కడయుండియున్నాడు, ముందుకు మరియు వెనుకకు నడుచుచున్నాడు, ఆ పొడవైన లోయగుండా చూస్తున్నాడు, అది దిగువనుండి వెనుకవరకు 25 మైళ్ళుయున్నది. అక్కడ తన సొంత తండ్రి గృహము ఫిలిస్తీయుల చేతిలో బందీగా యున్నది. అదిగో ఆ దూరములో సౌలు యున్నాడు. మరియు తిన్నగా వాటి మధ్యకూర్చొని, చూడండి, పక్షములు వహించుటకు, ఈయన ఇక్కడకు వచ్చాడు. ఇశ్రాయేలు అంతయూ బ్రద్దలైపోయిన గొప్పసమయమును అతడు చూస్తున్నాడు. సంఘము వివిధమైన శాఖలుగా బ్రద్దలైపోయినది, చెప్పాలంటే. ఇక్కడ

ఏమి చేయవలెనో అర్థముకాక, దావీదు ఆ వెనుక నిలబడియున్నాడు, మరియు ఇంకనూ ఆయనపై అభిషేకము నిలిచియున్నదని అతడు ఎరిగి యున్నాడు (టేపు మీద ఖాళీ యున్నది - ఎడి) ఆ అభిషేకము అక్కడ యున్నదని వారు ఎరిగియుండిరి. దావీదు రాజు కాబోవుచున్నాడని వారు ఎరిగియుండిరి. హల్లెలూయ!.

101. ఎవరు రాజు కాబోవుచున్నాడో మనము ఎరుగుదుము. ఎవరు అధ్యక్షుడు కాబోవుచున్నాడు అన్నది లెక్కకాదు. ఎవరు రాజుకాబోవుచున్నారో నాకు తెలుసు. ఆయన రాజు కాబోవుచున్నాడు. నిలబడుటకు ఏదో అవసరమైయున్నదని నాకు తెలుసు, అయితే దేవా, సంఘశాఖలకు మరియు సమస్తమునకు నా కన్నులను మూసివేయుము. అదిగో, ఆత్మసంబంధమైన దృష్టి ద్వారా దానిని చూడుము, ఆయన రాబోవుచున్నరాజు అని నేను ఆయనను సేవిస్తాను. అది మరణమైనను, నన్ను చనిపోనిమ్ము. అది నా కుటుంబమైనా, అది ప్రియమైనవారైనా, అది నాయొక్క సంఘశాఖయైనా, అది ఏమైనను, నన్ను క్రీస్తును సేవించనియ్యండి. నేను ఆయనతో నిలిచి యుంటాను. వారు దేవుని యొక్క యోధులు, దావీదుతోయున్నవారివలె నేను ఉంటాను (తె॥త॥దారుడు). ఏ సమయములోనైనా నడిచివెళ్ళుటకు, వారు తమ ఖడ్గములపై చేతులను యుంచియున్నారు. ఆవిధముగానే దేవుని యొక్క యోధులు యుంటారు, సిద్ధముగా.

102. “సాంఘిక మర్యాదకొరకు నీవు కొంచెము సారాయిని తీసుకొన వలెను”, అని శత్రువు అంటాడు.

103. “నేను అపవిత్రమైన దానిని ముట్టను”, ఆమెన్. అక్కడే శత్రువు యున్నాడు. అక్కడే దానియొక్క యోధుడున్నాడు.

104. “నీవు నమ్ముటువంటి ఆ పాత పరిశుద్ధరోలరు చెత్తను నీవు ఎందుకు వ్యతిరేకించవు?”

105. “నేను దేవునిని నమ్మియున్నాను. నేను దేవునికి నమ్మకముగా నిలబడతాను”. నీవు అక్కడేయున్నావు. అక్కడే యోధులు యున్నారు.

“ఓ, నీ భావము...అక్కడ దైవికస్పష్టత అనువంటిది ఏదియులేదు”.

“నీవు దానినేనా యోచించేది. నాకు దానికంటె ఇంకా బాగా తెలుసు”. చూడండి?

106. "పరిశుద్ధాత్మ బాప్తిస్మము అనువంటి కార్యము అక్కడలేదు, ఆ రోజులు గతించిపోయినవి".

107. "అదేనా నీవు తలంచేది నేను ఇదివరకే దానిని పొంది యున్నాను. దానిని గూర్చి నీవు నాకు చెప్పుటకు అది ఎంతో ఆలశ్యమైనది".

108. ఆ చిన్నపాత ఎర్రగా కనబడు బాలునిపై అభిషేకముయున్నదని వారికి తెలుసు. అతడు రాజు కాబోవుచున్నాడని వారికి తెలుసు.

109. కాని దావీదు తన సొంతమనస్సులో నిరాశచెందియున్నాడు. నేను ఊహించగలను. ఒక్కనిమిషము, మనము అతనిని గమనిద్దాము. బయటకువెళ్ళి. వెనుకకు కూర్చొనియున్నాడు. క్రిందికిచూస్తూ ఆలోచి స్తున్నాడు, "నా సొంత ప్రియమైన పట్టణము, బెత్లెహేము, అక్కడ దానిని చూస్తున్నాడు, అక్కడ దేవునియొక్క గొప్పకార్యములు సంభవించియున్నవి; అక్కడ నా తండ్రియొక్క తండ్రి, ఆయన తండ్రియొక్క తండ్రి అక్కడ జన్మించి యున్నారు; అక్కడ నా అమ్మమ్మ-అమ్మమ్మ-అమ్మమ్మ-అమ్మమ్మ, అదిగో, యూదాను కనుసమయములో ఆమె పలికినది, నేను ఆ గోత్రము నుండియే వచ్చియున్నాను, అదిగో అక్కడ ఏదో సహజాతీతమైనదియున్నది. ఆమె వారి స్థానమును పలికినది. మరియు అక్కడ యెహోషువ ఆ కుమారుని, తిన్నగా ఆ స్థలములో యుంచియున్నాడు...మరియు దానిగుండా ఈ కార్యములన్నియు వచ్చియున్నవి. అది తప్పక ఆలాగుయుండవలెను. నేను ఒక గొర్రెలనుకాయుకాపరిని, మరియు నాతలపై నీవు నూనెను పోసి యున్నావు. నేను రాజునౌతానని నీవు చెప్పియున్నావు. నేను నిన్ను నమ్మి యున్నాను. ఆమెన్".

110. తరువాత అతడు వెనుకకు వెళ్ళి, అక్కడ క్రిందకుచూసి, తలంచుకున్నాడు, "మంచిది, అదిగో నేను జన్మించియున్న ఆ చిన్న నా పట్టణములో, నేను అక్కడ ఆ చిన్న గుంపుతోయున్నాను, అవి మంచి పాత రోజులు.

111. మెథడిస్టువారు వారి యొక్క పాతరోజులను వెనుకకు తిరిగి చూచుకొంటే అది బాగుంటుంది, వారు కొద్దిమందిగాయున్నప్పుడు దూరముగాయున్న ఆచిన్న గదుల మధ్యలో అమెరికాలో, దేవునియొక్కశక్తి

క్రింద వారు పడిపోయియున్నారు, మరియు అప్పుడు వారి ముఖములమీద నీరు చల్లబడెడిది. బాప్టిష్టువారైన మీరు కూడా, మీరు ఎక్కడనుండి వచ్చియున్నారో తిరిగిచూస్తే అది బాగుంటుంది, మరియు మిగిలినవారందరూ. పెంతికొస్తువారైన మీరు, మీరు ఎక్కడనుండి వచ్చియున్నారో తిరిగిచూస్తే బాగుంటుంది. అది సత్యము.

112. యుద్ధము యొక్క వేడిమధ్యలో దావీదు ఆలోచించుట ప్రారంభించాడు, "ఓ, ఆ రాత్రులు నాకు గుర్తున్నాయి, అప్పుడు నేను అదిగో ఆ కొండ ప్రక్కనపరుండియున్నాను. ఆ నక్షత్రములను నేను గమనించుట నాకు జ్ఞాపకమున్నది, అదిగో అవి పైకి ఎలా కదిలియున్నవో, మరియు దేవుడు ఎలా నాచిన్న బాల్యహృదయముతో మాట్లాడియున్నాడో, ఒక దినమున నేను ఎంతో ఆత్మలోయున్నప్పుడు నాకు గుర్తున్నది, నేను మేఘములను మరియు పచ్చికబయళ్ళను చూస్తూ, చివరకు నేను ఇలా కేకలువేసి, ఆత్మలో ఇలా పాడాను:

"యెహోవా నా కాపరి, నాకు లేమి కలుగదు
గాంఢాంధకారపులోయలో నేను సంచరించినను
ఏ అపాయమునకు భయపడను..."

113. ఓ, మై! ఇక్కడే అతడు తిన్నగా, అప్పుడే మరణపుకోరలలో, రెండువైపులా యున్నాడు. "అవును, గాఢాంధకారపులోయలో నేను సంచరించినను! ఆపాతమంచిరోజులు, అప్పుడు దేవునిఆత్మ నాతోయున్నది, దేవుడునాతోయున్నాడు! నేను ఆయనకు స్తుతులు పాడాను. నేను ఆయనలో ఆనందించాను.

114. ఒకసారి నాకు గుర్తున్నది, ఆపాత చిన్నసింహము, ఒక ఉదయమున పైకిలేచి నా గొర్రెలలో ఒకదానిని పట్టుకొన్నది. మరియు దేవునియొక్క ఆత్మ నామీదకు వచ్చియున్నది, నేను వెళ్ళి దానిని గుంజుకొని ముక్కలుగా చేశాను. ఆ విడుదల నాకు జ్ఞాపకమున్నది. ఓ, ఆ సాయంకాలము నేను గుర్తుచేసికొనగలను, సరిగ్గా సూర్యుడు అస్తమించక ముందు ఒక ఎలుగుబంటి లోనికివచ్చి ఒక గొర్రెను పట్టుకొన్నది, నేను దానిని చంపియున్నాను. అవి గొప్పవిడుదల!.

115. "నేను ఆయనకు స్తుతులుపాడినపుడు నా బాల్యదినములలో, నేను నా గొర్రెలనుకాయుచుండగా నాకు గుర్తున్నది. ఓదేవా, నన్ను తిరిగి ఆ స్థలమునకు తీసుకొనివెళ్ళుము. ఆ మొదటిప్రేమకు నన్ను తీసుకొని వెళ్ళుము. నా గొర్రెల యొక్క దండమును తిరిగి నాకు ఇచ్చుటకు తీసుకొని పొమ్ము. తిరిగి నా గొర్రెలమందను నాకిమ్ము. ఆ వెనుక నన్ను ఒంటరిగా యుండనిమ్ము, నిన్ను ఆరాధించనిమ్ము".

116. అది, కొన్నిసార్లు మనము యోచిస్తాము. అయితే మనము యుద్ధము యొక్క వేడిలోయున్నాము. తప్పక ఏదో జరగవలసియున్నది. ఒకప్పుడు మేము పిల్లలమైయున్నాము. ఇప్పుడు మేము ఎదిగినవారము. ఆ యుద్ధము ముందుకు కొనసాగుచున్నది. నాకు గుర్తున్నది రంపపుపొట్టు నేలమీద పొంగినపుడు ప్రజలు కేకలువేసి అరిచారు. మరియు నీవు ప్రజల కొరకు ఎక్కడకు వారిచుట్టూ చేరుకోలేకపోయేవాడవు. అయితే అది ఈ దినమున అలా లేదు. యుద్ధము కొనసాగుచున్నది. ఓ! అది విలియం బ్రెన్‌హామ్ కాదు, ఆ చిన్న బాలబోధకుడు ఇక ఎంతమాత్రమును కాదు. నీవు తప్పక ఒకదానిని ఉత్పత్తిచేయవలసియున్నది. అవునండి. అక్కడ తప్పక అది భిన్నముగా యుండవలసియున్నది. అది సమయమైయున్నది. యుద్ధము కొనసాగుచున్నది. వేడి ఉధృతమగుచున్నది. ఆ గ్రంధములో వ్రాయబడిన ప్రతిఒక్కరూ, ఆ ప్రజలు, విమోచించబడు సమయమైయున్నది. ఇప్పుడు సమయము వచ్చియున్నది.

117. దావీదు, తన నిరాశలన్నిటితో ముందుకు మరియు వెనుకకు నడుస్తూ ఆలోచనచేయుచున్నాడు. "ఓ, ఈ ఎండవేళ! అయ్యో! ఓ, అది ఎంతో వేడిగాయున్నది! సౌలు ఈ మార్గమునుండి రావచ్చు! చుట్టూ ప్రతిచోట సైన్యములున్నవి. మరియు మనము ఇక్కడ ఈ గుహ ద్వారమునొద్ద కూర్చొని యున్నాము. మరియు, ఇంకనూ, అభిషేకపుతైలము నామీద యున్నది. ఇది ఎలా జరగుతుంది? ఓ, నేను నీళ్ళు త్రాగితే బాగుంటుంది". అప్పుడు అతని మనసు వెనుకకు, బెత్లెహేము యొక్క గవునుల యొద్దకు వెళ్ళింది. అక్కడ ఒక బావియున్నది. అక్కడ యున్నటువంటి నీరు ఎక్కడనూ లేదు.

118. మీకు తెలుసా, పాలస్తీనా కొంత చెడ్డనీరును కలిగియున్నది. వారు చెడ్డనీటిని కలిగియున్నారు. మరియు వారు ఇంకనూ ఆ నల్లటి నీటి ద్వారా జ్వరమును అలాటివి వారిలో కలిగియున్నారు. మరియు దానిలోని మొత్తమూ క్షారగుణము కలిగిన విషపూరితమైన నీరు, అది నిన్ను చంపి వేస్తుంది.

119. అయితే బెత్లెహేము ఈ సంస్థానములో నీటిపీఠము కూడా. బెత్లెహేము కలిగియున్న నీరుకంటె మంచినీరు ఎక్కడనూలేదు. దావీదు ఇలా తలస్తూయుండేవాడు, "నేను నాయొక్క గొర్రెలను తీసుకొని ఉదయమున బయలుదేరినపుడు, నేను ఆపాత నీటిబావిగుండా వెళుతూ దాని నీరు త్రాగేవాడను. ఓ, ఎంతచల్లని నీరు, ఎంత తియ్యనినీరు, మరియు ఎలా అది దాహమును తీర్చేదో!".

120. ఇప్పుడు అతని గొంతు ఎండిపోవుచున్నది, ఇంకనూ అతడు అభిషేకించబడినవాడు. "ఓ, నేను కేవలము ఆ నీరు త్రాగితే బాగుంటుంది!" ఇప్పుడు అతని యోధులు...అతడు, అతని యొక్క నిరాశలో కేకలువేశాడు. "ఓ, అతని యొక్క బాల్యదినములనుగూర్చి మరియు అతని విజయములను గూర్చి అతడు కలకంటున్నాడు, మరియు అతడు ఇప్పుడు కూర్చొనియున్న స్థలములో నిప్పుల మధ్య ఇక్కడ కూర్చొనియున్నాడు, అతడు అరిచాడు. "ఓ, ఎవరైనా నాకు బెత్లెహేము నీళ్ళను తెస్తారా!".

121. ఇప్పుడు, అతని యొక్క యోధులు అతని యొక్క ఆలోచనను అనువదించలేరు, కాని సోదరుడా, వారు వారియందున్న సమస్తముతో అతని ప్రేమించియున్నారు. అతని అతిచిన్న కోర్కె వారికి ఒక ఆజ్ఞగాయుండెను. అతని బలమైన యోధులలో ముగ్గురు వారి ఖడ్గములను దూసి వారి గుడారములనుండి బయలుదేరి వారి దారిని 25 మైళ్ళు నరుకుకొంటూ వెళ్ళారు, దావీదు, వారు వెళుతూయుండగా, సందేహము లేదు, అతడు ఆశ్చర్యపడ్డాడు, "వారు ఎక్కడయున్నారు? వారు ఏమిచేసి యున్నారు? వారు ఎక్కడకు వెళ్ళారు? వారు వారి యొక్క ప్రాణములను సాహసము చేయు చున్నారని వారికి తెలుసా?" 25మైళ్ళు దారిగుండా ప్రతిచోట సైనికులు అకస్మాత్తుగా దాడిచేయు స్థలములో వారున్నారు, వారు

తిన్నగా మరణపు కోరలలో యున్నారు. వారి ఖడ్గములు మెరయుచున్నవి, మరియు వారి డాళ్ళు పేల్చివేయుచున్నవి. అయితే వారి మనిషి, అతడు రాజు అవుతాడని వారు నమ్మినవారి సోదరుడు, నీరును కోరియున్నాడు.

122. ఓ, సోదరుడా, ఈ దినమునయున్న యోధులు అనుమానములు, అవిశ్వాసము మరియు నామకార్థభక్తిగుండా, దేవునియొక్క సన్నిధిని తాజాపర్చుటకు, ఆయన కోర్కెలకు వారి ఖడ్గములతో వారిమార్గముగుండా కోయగలరా, అని నేను ఆశ్చర్యపడుచున్నాను? "ఆయన కోర్కెలలో అతి చిన్నది; అది ఆఫ్రికా దేశమైనా, ఇండియాదేశమైనా, అది వీధిగుండా యైనా, అది ఎక్కడయైయున్నప్పటికి. ప్రభువా, నీ కనీసపు చిన్నకోర్కెలు నాకు ఆజ్ఞగా యున్నాయి". అలాటి యోధులే అతని ప్రక్కన నిలబడి యున్నారు. "వారు నన్ను పరిశుద్ధరోలరు అని పిలిచినా, నా పేరును తలవంపులుగా చేసినా, వారు నన్ను వీధులలో తన్నినా, అది నాకు లెక్కకాదు. నీ కోర్కెయే నాకు ఆజ్ఞయై యున్నది.

123. వారు ఏమిచేశారు? వారు ఆబావినొద్దకు వెళ్ళువరకు వారి మార్గముగుండా పోరాడుచువెళ్ళారు. వారు ఒక బక్కెటుతోనీళ్ళను ముంచి యున్నారు. మరియు ఇక్కడవారు, వారి మార్గమును తిన్నగా ఇరువైపులా కుడినుండి ఎడమకు నరుకుకొంటూ వారు దావీదు సముఖమునకు తిరిగి వచ్చియున్నారు. వారన్నారు, "నా ప్రభువా, ఇవిగో నీళ్ళు" ఓ, మై! ఏమిటి? ఒక అవమానమునకుగురైనమనిషి. సంఘము ద్వారా ద్వేషించబడినవ్యక్తి. రాజుద్వారా ద్వేషించబడిన వ్యక్తి. ఫిలిష్తీయులద్వారా ద్వేషించబడినవ్యక్తి. దరిదాపుగా ప్రతిచోట ద్వేషించబడినవ్యక్తి. అయితే ఆయనను వెంబడించిన ఒకచిన్నగుంపు, అతడు రాబోవుచున్న రాజు అని ఎరిగియుండిరి.

124. ఈ దినమున, నేను నిన్ను ఎరుగుదును. మేము గొప్పపాటలు పాడుతాము. మేము గొప్ప ఆలయములు నిర్మిస్తాము. ప్రతిచోట మేము గొప్ప జాతీయగీతములను మేము కలిగియున్నాము. మేము ఆరీతిగా ఆయనను స్తుతిస్తాము అని వారు చెప్పుచున్నారు (తె॥త॥దారుడు) కాని యేసు అన్నాడు, "మనుషుల ఆజ్ఞలు దైవోపదేశములని మీరు బోధిస్తూ, మీ హృదయములలో మీరు నాకు దూరముగా యున్నారు". పరిశుద్ధాత్ముడు

లోనికి వచ్చి సంఘములో యేసుక్రీస్తు యొక్క సన్నిధిని కనపరుస్తూ, ఏదైనా చేయనియ్యండి, వారు నిన్ను తలుపుబయటకు తన్నివేస్తారు. "మనుషుల కట్టడలను దైవోపదేశములుగా వారు బోధిస్తూ, వారు నన్ను వ్యర్ధముగా ఆరాధించుచున్నారు, వారు ఆరాధిస్తారు, అయితే వారు దానిని వ్యర్ధముగా చేస్తారు".

125. అయితేవారు అతనిని నమ్మినయోధులైయున్నారు. ఆత్మ సంబంధమైన గ్రహింపుతో, అదిగో బెత్లెహేములోవలె, అక్కడ యోధులు దానియొద్దనిలబడి యున్నారు.

126. దావీదు, ఈ నీళ్ళతోయున్న బక్కెట్‌ను పట్టుకొన్నాడు. అతడు దానివైపు చూశాడు. మరియు బైబిలు చెప్పియున్నది, అతడు వాటిని నేలపై క్రుమ్మరించి ఇలా అన్నాడు, "దానిని త్రాగుట నాకు దూరముగా యుండును గాక, కారణము వీరు, నా... నీ యోధులు అదిగో అక్కడకు వెళ్ళి నాకు నీరు తెచ్చుటకు వారి ప్రాణమునకు సాహసించియున్నారు. అది ఆ మనుషుల యొక్క రక్తము. నేను దానిని చేయలేను". మరియు వారి ప్రాణములను తెగించి తెచ్చిన ఈ తియ్యనినీరు, వారు శత్రువుదారిగుండా బ్రద్దలుచేసికొని వాటిని తెచ్చుటకు అక్కడకు వెళ్ళియున్నారు, దావీదు వాటిని నేలమీద ప్రభువుకు స్వేచ్ఛార్పణగా క్రుమ్మరించెను. అది హీనముకాదు. అది కేవలము లేఖములను నెరవేర్చుచున్నది.

127. కారణము యేసు కూడా బెత్లెహేమునుండి వచ్చియున్ననూ, ఆయన జీవాహారమైయున్నాడు, మరియు ఆయన జీవజలముకూడా. నిశ్చయముగా, అది ఆయనేయైయున్నాడు, మరియు ఆయన ఏమిచేసి యున్నాడు? ఆయన దావీదులోను మరియు యోధులలోను ప్రాతినిధ్యము వహించియున్నాడు, కారణము ఆయన రాజుయైయుండి, మరియు యోధుడై యుండి, ఆయన వచ్చి శత్రువు పాళెములగుండా వెళ్ళియున్నాడు. ఆమెన్. మరణమును, సమాధిని మరియు పాతాళమును జయించి, తన స్వరక్తమును, యోహాను 3:16 నెరవేరునట్లుగా క్రుమ్మరించెను.

**దేవుడు లోకమును ఎంతో ప్రేమించును. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవముపొందునట్లు ఆయనను అనుగ్రహించెను.**

128. అది, ఆయన నీరు ఇచ్చుటను ప్రాతినిధ్యము వహించుటకాదు, కాని ఆయనే నీరైయున్నాడు, నశించుచున్న ప్రజలు జీవముపొందునట్లుగా, ఆయన దానిని ఎలా చేశాడు? తన సొంతరక్తము ద్వారా, దానిని బయటకు క్రుమ్మరించుట దానిని వలకపోయుటకాదు. అది ఒక ఊహించని సంఘటనయై యున్నది. ఆయన కల్వరిలో దానిని ఉచితముగా కుమ్మరించి యున్నాడు, శత్రువు యొక్క ప్రతిదారిగుండా ఆయన వెళ్ళిన తరువాత, లోకమునకు రొట్టెలగంపగా యుండునట్లు ఆయన తన జీవమును క్రుమ్మరించెను.

మరియు ఊట రక్తముతో నిండియున్నది
ఇమ్మానుయేలు రక్తనాళములనుండి తీయబడినది
పాపులు ఆ ప్రవాహము క్రింద మునిగినపుడు
వారి దోషపు మరకలన్నియూ పోగొట్టుకొంటారు.

129. ఆ కారణమునుబట్టియే ఆయన బెత్లెహేములో జన్మించి యున్నాడు. అందుచేతనే ఆయన రావలసియుండెను, కారణము అది ఆహారమునకు కేంద్రమైయున్నది, జీవాహారము. అది నీటికేంద్రమై యుండెను. అది ఏమిటి? జీవజలము. మరియు యేసులో ఆరెండూ యున్నవి, జీవాహారము మరియు జీవజలము, అందుచేత ఆయన వచ్చి బెత్లెహేములో జన్మించవలసియుండెను.

"యూదా బెత్లెహేమువైన నీవు, గొప్ప ప్రధానులలో అల్పమైనదానవు కావు? నీవు ఒక సాధారణమైన చిన్నబోధకుడవు. నీవు ఒక చిన్నవాడవు, అయినను నీనుండి ప్రధాని వస్తాడు, పురాతనకాలము మొదలుకొని శాశ్విత కాలమునుండి శాశ్వితకాలము వరకు. ఎల్లప్పుడు శాశ్వితకాలము నుండి శాశ్వతకాలము వరకు ఎల్లప్పుడును ఆయనముందు నడకలు వెళ్ళుచున్నవి".

130. ఆ కారణమునుబట్టియే ఆయన యూదా బెత్లెహేములో జన్మించవలసియుండెను. అది ఆయనను ఊయల ఊపినది. మరియు, నా సోదరుడా, ఆయన ఈ దినమున ఊయల ఊపగోరుస్థలము ఆయన కోరునది ఏమనగా, నీ సొంతజీవిలో, నీ యొక్క సొంత హృదయములో, నీ నుండి ఆయన ప్రదర్శింపబడగోరుచున్నాడు, జీవజలములు, నశించు

చున్న ప్రజలకు, మరియు ఆకలితో చనిపోవుచున్న ప్రజలకు జీవాహారము. ఆయనే జీవాహారము మరియు జీవజలము, అవిరెండూ మనిషి జీవించుటకు ప్రాముఖ్యమైనవి, అవే రొట్టె మరియు నీరు, అది వాగ్దానము చేయబడి యున్నది, నిశ్చయముగా.

131. ఒక్క క్షణము మనమ తలలను వంచుదాము. అలాచేయు చుండగా, మీ చెక్కుచెదరని దృష్టిని నేను కోరుచున్నాను. నీవు ఎన్నడైనా బెత్లెహేముకు వెళ్ళియున్నావా, ఈ ఉదయమున? నీవు ఎన్నడూ బెత్లెహేము వెళ్ళియుండకపోతే...

132. అది బెత్లెహేము యొక్క ఎఫ్రాతాగా పిలువబడినది కూడా. బెత్లెహేము యొక్క ఎఫ్రాతా. ఎఫ్రాతా అనగా భావము "వేరు". hemp అను మాట (హెంప్) నుండి అది వస్తుంది, హెంప్ అనగా భావము "వేరు". మరియు పురాతన జిల్లా అక్కడ ఎఫ్రాతాగా పిలువబడినది, "అది జీవమునకు ఆరంభమైయున్నది. క్రీస్తు అన్నాడు, "మీరు నాయందు నిలిచి యున్నట్లైతే! నేను ద్రాక్షావల్లిని, మీరు తీగెలు". సమస్తజీవమునకు ఆయనే వేరు.

133. నీవు ఎన్నడూ బెత్లెహేముకు, ఎఫ్రాతా బెత్లెహేమునకురానట్లైతే, ఈ ఉదయమున రమ్ము. మరియు ఆయనను నీరక్షకుడిగా స్వీకరించుము, మరియు ఆయన నీ పాపములను క్షమిస్తాడు. మీరు మీచేతులను ఆయనకు ఎత్తుతారా? మరియు ఇలాచెపుతారా, "ప్రభువైన దేవ, ఇప్పుడు నాపట్ల జాలిని చూపుము. ఇప్పుడు, నేను ఇక్కడ, నా హృదయమంతటితో యేసు నొద్దకు వచ్చుచున్నాను. నేను నీయొక్క బెత్లెహేమునొద్దకు, నీళ్ళయొద్దకు మరియు జీవాహారమునొద్దకు వచ్చుచున్నాను. ఇప్పుడు నేను ఆయనను నా వ్యక్తిగతరక్షకుడిగా అంగీకరిస్తాను". ఆ వెనుకయున్న యవ్వనస్థుడా, ప్రభువు నిన్ను దీవించును. ప్రభువు నిన్ను దీవించును. చిన్నవాడా, ప్రభువు నిన్ను దీవించును.

134. అక్కడ మరొకరు యున్నారా? చెప్పండి, "ఇప్పుడు నేను వచ్చుచున్నాను; నా చేతులలో ఏదియులేదు. నేను నిలబడిదప్పిగొనుచున్నాను నాగొంతు ఎండిపోయినది ఎక్కడకు వెళ్ళి నిజమైనజీవమును కనుగొనాలి

అని నేను తిరుగులాడుచున్నాను. నేను తిరుగులాడుచున్నాను, నేను సంఘములలో చేరియున్నాను". సహోదరీ, ప్రభువు నిన్ను దీవించునుగాక. "నేను సంఘములో చేరియున్నాను, నేను సమస్తమును ఎలాచేయాలో నేను ఎరిగినట్లుగా చేసియున్నాను. బ్రెన్‌హామ్ సోదరుడా, అయితే నేను ఇంకను ఎన్నడూ ఆ జీవమిచ్చు వనరులను తాకియుండలేదు. ఇప్పుడు నేను దానిని స్వీకరించుటకు, ప్రభువా, వచ్చుచున్నాను". ఆయన నీకొరకు ఇక్కడ యున్నాడు. నీవు నీచేతిని ఎత్తగలవా? చెప్పు, "ప్రభువా, అది నేనే, నిలబడి అవసరతలోయున్నవాడను".

మనము ప్రార్థించుచుండగా ప్రభువు మిమ్ములను దీవించును.

135. ఓ, ప్రభువైన దేవా, బహుశ నీవు వాటి గురుతులతో అక్కడ వాటిని యుంచిన ప్రకారము, లేఖనములనుండి ఈచిన్న విరిగిపోయిన వర్తమానమును తెచ్చియున్నాను. "అది జ్ఞానులకు మరియు వివేకముగల వారికి మరుగుగాయుండి, నేర్చుకొను పసిబాలురకు అది బయలుపర్చ బడినది". ఎలా ఆ చిన్న బెత్లెహేము, వాటన్నిటిలో అది చిన్నది! ప్రవక్త ఎలా దానిని చెప్పియున్నాడు? నీవు ప్రధానులలో స్వల్పమైనదానవుకావు?" ఆ చిన్న ప్రాముఖ్యతలేని స్థలమునుండి ఇశ్రాయేలును ఏలు అధిపతిని తెచ్చుటకు, అది ఎంతో దేవునిని సంతోషపర్చినది. ప్రభువైనదేవా, ప్రభువైన యేసు యొక్క ఎర్రనిరక్తపుప్రవాహముద్వారా కడుగబడిన ఆ చిన్న ప్రజలగుంపు నుండి, ఆ గుంపుద్వారా, ఎక్కడో, ప్రభువా, ఈ ప్రపంచమంతటనుండి, క్రీస్తును నీవు తిరిగి తెస్తావు, ఆయన ఇనుపదండముతో దేశములను ఏలుతాడు.

136. తండ్రివైన దేవా, నీకు ప్రార్థనచేయుచున్నాను, ఇక్కడ హాజరై యున్న ప్రతిఒక్కరిపట్ల కనికరమును చూపుము, మరియు మేము నీయొక్క బెత్లెహేమునకు వచ్చుదుముగాక. "ఓ నమ్మకమైనవారలారా, రండి", "బెత్లెహేమునకు రమ్మని మనము పాడుచుంటిమి". ప్రభువా, అదిగో ఆచిన్న పట్టణమునకు అది వెళ్ళుట అని వారు చూచుటకాదు, అది ఒకప్పుడు ఒక గురుతుగాయున్నది. అయితే వారు యథార్థతకు, యేసుక్రీస్తునొద్దకు, దేవునియొక్క జీవాహారమునకు మరియు జీవజలమునకు వారు వచ్చుదురు గాక.

137. చేతులను ఎత్తిన వీరిని ప్రభువా, ఇప్పుడే నీ రాజ్యములోనికి స్వీకరించండి. కారణము విశ్వాసము ద్వారా వారు ఆయనను స్వీకరించారు. విశ్వాసము ద్వారానే వారు తమ చేతులను ఎత్తియున్నారు. మరియు విశ్వాసము ద్వారానే నీవు వారిని స్వీకరిస్తావని నేను నమ్ముదును. వారు నయోమివలె దూరముగా వెళ్ళకుండా ఎన్నడూ తప్పిపోకుండా ప్రభువా, వారిని బెత్లెహేమునొద్దయుంచుము. సమయము బహుశ కఠినముగా మారినపుడు వారు తిన్నగా బెత్లెహేమునొద్ద నిలిచియుందురుగాక. రాను రాను అది బాగుంటుంది, ప్రభువా దానిని దయచేయుము.

138. రోగముతోయున్నవారిని మరియు బాధించబడుచున్నవారిపట్ల కనికరమును చూపుమని నేను నీకు ప్రార్థనచేయుచున్నాను. ప్రభువా, ఇక్కడ యున్న వీరికి నీయొక్క స్వస్థతా స్పర్శ అవసరమైయున్నది. ఓ, ప్రభువా, బెత్లెహేమును ఆమె యొక్క పూర్వపు మహిమకు నీవు పునరుద్ధరించావు. ఇబ్బంది సమయములో, ఆమె రోగముతో ఉన్నప్పుడు, నీవు ఆమెను పునరుద్ధ రించావు. నీవు తిన్నగా తిరిగి నయోమిని యవలకోత కాలములో ఆమెను తెచ్చియున్నావు, మరియు ఇప్పుడు, తండ్రీ, ప్రతి నయోమిని, ఇక్కడయున్న ప్రతిఒక్కరిని, అవసరములోయున్నవారిని తిరిగి తెమ్ము అని మేము ప్రార్థించు చున్నాము. దేవా, నేను ప్రార్థనచేయుచున్నాను. అది సరిగ్గా యవలకోత కాలమైయున్నది. ఆ కనబడిన గొప్ప యవల రొట్టె, ఆకొండమీదుగా దొర్లు కుంటూ, శత్రువు యొక్క పాళెములో పడినది. దేవా, ఇప్పుడు ఈ కట్టడము లోనికి ఆగొప్ప యవల రొట్టెను తెమ్మని, నేను ప్రార్థనచేయుచున్నాను, మరియు అది ప్రజలరోగమునకు మరియు వారి పాపమునకు ప్రాయచిత్తము గా యుండునుగాక. మరియు నీదైవిక సన్నిధిలో ప్రతిఒక్కరిని స్వస్థపర్చుము.

139. ప్రభువా, బహుశ అది నాయొక్క వ్యక్తిగతమైన భావనయై యున్నది, అయితే నీవు సమీపముగా యున్నావని, నీవు ఎంతో ఇక్కడ సమీపముగా యున్నావనియు నేను భావించుచున్నాను. నీవు ఇక్కడ యున్నావని నేను నమ్ముచున్నాను. మరియు ప్రజలనుబట్టి నేను ఇది చెప్పుట లేదు. నీవు మనిషియొక్క హృదయమును ఎరిగినవాడవు. ఆ యోధుల వలె ఎలాగైనా వారును ఈ ఉదయమున ఆ దర్శనమును పట్టుకొంటారని

ప్రభువా, నేను ప్రార్ధన చేయుచున్నాను. అదే నీయొక్క గొప్ప సర్వశక్తి, నీ యొక్క గొప్పశక్తి, నీయొక్క గొప్పసన్నిధి. నీవు, ఎవరనగా దేవునికుమారుడవు, రాజువు, అభిషేకించబడినవాడవు, నీవు మా మధ్యయున్నావు! వారు దాని యొక్క సన్నివేశమును, వారియొక్క ఆత్మలలో పట్టుకొందురుగాక, మరియు వారి యొక్క రుగ్మతలన్నిటినుండి వారు స్వస్థతనొందుదురుగాక. నేను దానిని వారిమీద యుంచుచుండగా, నీ కుమారుడైన ప్రభువైన యేసుక్రీస్తు నామములో ఈ ప్రార్ధన అడుగుచున్నాను. ఆమెన్.

140. నేను దేవుని నమ్ముచున్నాను, ఆయన మాటలన్నియు నమ్ము చున్నాను, ఆయన వాక్యములో ప్రతిభాగము దైవికముగా ప్రేరేపించబడిన దని నేను నమ్ముచున్నాను. ఆయన " ఎప్పుడో యుండియున్నవాడు", కాదని, అయితే ఆయన ప్రస్తుతము యున్నవాడని, "నేను ఉన్నవాడను", ఎల్లప్పుడు జీవించు చున్న ఆయనసన్నిధి. ఇక్కడయున్న ఈ ప్రజలమధ్యలో, ఇప్పుడే తిన్నగా నేను దానిని నమ్ముచున్నాను.

141. చేతులను ఎత్తినమీరు, ఒక సంఘమును కనుగొనండి, "యేసుక్రీస్తు నామములో, దేవునిని పిలుస్తూ, మీ పాపములను కడిగివేసు కొంటూ, బాప్తిస్మమును పొందండి", ఆయన త్వరగా వచ్చుచున్నాడని కూడా నమ్మండి. ఆయన రెండవరాకడలో ఆయన ప్రత్యక్షము కావలసియున్నది.

142. రోగులను స్వస్థపర్చుటకు, మరియు అవసరతలోయున్నవారిని బాగుచేయుటకు ఆయన సన్నిధి ఇక్కడ యున్నదని నేను నమ్ముచున్నాను. ఒకరితరువాత ఒకరు మీరు ప్రార్ధించబడనవసరములేదు. మొన్నరాత్రి ప్రజలకు నేను దానిని ఋజువుచేశాను, ఏమి సంభవించియున్నదో వారికి నేను చూపగోరాను.

143. అక్కడ ఒక ప్రత్యేకమైన యవ్వనస్థుడుయున్నాడు, అతడు అక్కడ కూర్చొని, ఇప్పుడు తిన్నగా నావైపు చూస్తున్నాడు, ఎన్నోదినముల నుండి అతడు పడకమీదయున్నాడు. అతడి గొంతు వాచియున్నది, చివరకు అతడు ఏమియుతినలేడు. అతని జ్వరము ఎంతో అధికముగాయున్నది. మరియు అతడు తన తల్లి మరియు తన తండ్రితో చెప్పాడు, "పంపండి, బ్రెన్‌హామ్ సోదరుడు వచ్చి నాకొరకు ప్రార్ధించమనండి". ఎలాగైనా వారికి

నన్ను ఇబ్బందిపెట్టుట ఇష్టములేదు, కారణము నేను తీరికలేని స్థితిలో యున్నాను. మరియు ఏదో వారి గృహమునకు వెళ్ళుటకు నన్ను నడిపించినది.

144. అక్కడ కూర్చొనియుండగా, ఆ యవ్వనస్థునికి వారు ఒక ప్లేటును, ఒక మృదువైనగుడ్డును, మరేదో, కొన్ని మృదువైనచిక్కుడుగింజలను మెత్తగానలిపిపెట్టుటకు ప్రయత్నించారు. మరియు అతడు దానిని మ్రింగుటకు ప్రయత్నించుచుండెను. అతడు వాటిని మ్రింగివేసి, తన వ్రేలితో వాటిని నలిపెను. అతని పండ్లుఅన్నియూ వాచియున్నవి, మరియు చీము వాటినుండి కారుచున్నది. మరియు–ఆరీతిగా అతడు వాటిని తన చేతితో నుజ్జుచేయాలనుకొన్నాడు, మరియు ఆరీతిగా తన గొంతులోనికి పెట్టుకోవాలని ప్రయత్నించాడు. అతడు ఒకటి లేక రెండుసార్లు కొరికాడు, ఇంకా ముందుకు వెళ్ళలేకపోయాడు; వెనుకకు వాటిని నెట్టాడు.

145. నేను ప్రార్ధన చేయకుండా, అక్కడ కూర్చొనియున్నాను. అక్కడ ఏమి జరగుచున్నదో, ఒకచిన్న విషయముఅది, నీవు ప్రతి ఒక్కరికి దానిని చెప్పలేవు. లేదు. నేనన్నాను, "ప్రభువా, ప్రభువా ఇప్పుడు ఈ సంవత్సరము ముగియుటకు అది దగ్గరగా యున్నది. అక్కడ ఒకటి ఏదో కొత్తది వచ్చుచున్నది. ప్రభువా, నన్ను. అది ఇదియేనా? అది ఇదియేనా?" మరియు నేను దానిని చెప్పుట ప్రారంభించగానే, మరియు నా హృదయములో ఇప్పుడు దానిని చెప్పు. "నీవు ఇక్కడయున్నావని నాకు తెలుసు". ఆ యవ్వనస్థుడు ముందుకువంగి మరొకసారి కొరికాడు, మరొకసారి కొరికాడు, మరొకసారి కొరికాడు, మరియు ఆ ప్లేటునంతా ఖాళీచేశాడు, మరియు తన కారులో ఎక్కివెళ్ళిపోయాడు.

146. ఓ, ఆయన దేవుడైయున్నాడు, చూడండి, ఆయన సన్నిధి, ఆయన సన్నిధి. అది...అది ఆయనను హాజరుపరుస్తుంది.

147. మొన్నటిదినమున వారు అతనియొక్క తాజా చిత్రమును తీసినపుడు, అతడు అక్కడ నిలబడియుండుటను నేను చూశాను, నేను దానివైపు చూశాను, నేననుకొన్నాను, "మంచిది, వాటిమీద ప్రభువుయొక్క దూతను నేను చూసియున్నాను, మరియు అది అద్భుతముగాయున్నదని

కవచము దానిమీద ఎలాయున్నదో సమస్తమూ నాకు చూపించాడు, నేను ఎన్నడూ దానిని చూడలేదు. నేను వెళ్ళి దానిని తీసుకొని, దానివైపు చూశాను, మరియు అది అక్కడయున్నది. నేను ఇదివరకు ఎన్నడూ దానిని చూసియుండలేదు, ఓ, అది ఎలాటి భావనను నాకు తెచ్చియున్నదో, ఆయన హాజరైయున్నాడని ఎరుగుటకు ఒక ఆదరణ.

148. ఆయన ఇక్కడయున్నాడు, సరిగ్గా ఆయన యొక్క సన్నిధి. ప్రభువు యొక్క సన్నిధి రోగులను బాగుచేయుటకు అక్కడయున్నది ప్రభువు యొక్క సన్నిధి రోగులను బాగుచేయుటకు ఇక్కడ యున్నది. పాపులకు ఒప్పుదలను కలిగించుటకు ప్రభువుయొక్క సన్నిధి ఇక్కడయున్నది. ఆయన యొక్క ప్రజలమధ్యలో ప్రభువు యొక్క సన్నిధియున్నది, మరియు ఆయన దేవుని యొక్క బెత్లెహేము, సమృద్ధియైనరొట్టె మరియు సమృద్ధియైననీరు. నేను ఎంతో సంతోషముగాయున్నాను (మీరు సంతోషముగా లేరా?) ఏలయనగా మనము వచ్చి తిని, శాశ్వితముగా జీవించుటకు మనకు ఒక స్థలమున్నది.

149. ఇప్పుడు ప్రభువు మిమ్ములను దీవించును. సోదరుడా, నీవు ఏదైనా చెప్పగోరుచున్నావా? (సహోదరుడు నెవిల్ "లేదు", అనుచున్నాడు –ఎడి).

ఒక్క క్షణము మనము మన పాదముల మీద నిలబడుదాము. మన పాతశెలవు పుచ్చుకొనుపాట, "యేసు నామమును నీతో తీసుకొని వెళ్ళుము".

150. మీలో ఎంతమంది ప్రభువును ప్రేమిస్తున్నారు? మనము చేతులను ఎత్తియుండగా, మీ చేతులను పైకి ఎత్తి చూపడి. ఇప్పుడు దించండి, మీ ప్రక్కన నిలబడిన ఎవరితోనైనా కరచాలనము చేయండి. చెప్పండి, "యాత్రికుడా, దేవుడు నిన్ను దీవించును. దేవుడు నిన్ను దీవించును". అది బాగున్నది, తరువాత చుట్టూ, మంచిది. ఆరీతిగా మీరు ప్రతిఒక్కరితో పరిచయమును కలిగియుంటారు. మంచిది.

151. ఇప్పుడు తిన్నగా పరలోకమువైపు చూస్తూ, ఈపాటను ఇప్పుడు మనము పాడుదాము.

యేసునామమును నీతో తీసికొనుము.
శ్రమలో ఇబ్బందిలోయున్న బిడ్డా;
అది సంతోషమును ఆదరణను నీకు ఇస్తుంది,
నీవు ఎటువెళ్ళినా దానిని తీసుకెళ్ళు.
ప్రశస్తమైన నామము (ప్రశస్తమైన నామము),
ఓ, ఎంత మధురము!
భూలోకపు నిరీక్షణ, పరలోకపు ఆనందము;
ప్రశస్తమైన నామము (ప్రశస్తమైన నామము),
ఓ, ఎంత మధురము!
భూలోకపునిరీక్షణ, పరలోకపుఆనందము. ఇప్పుడు గుర్తుంచుకోండి.

**ఎందుకు అల్పమైన బెత్లెహేము ?**

*Why Little Bethlehem?*

Vol. 19 No. 13R

**"ఎందుకు అల్పమైన బెత్లెహేము? "** అను ఈ వర్తమానమును సహోదరుడు విలియం మారియన్ బ్రెన్‌హాం గారు డిసెంబరు 28వ తారీఖు, 1958వ సంవత్సరములో అమెరికాదేశములో ఇండియానా రాష్ట్రములోని జెఫర్‌సన్‌విల్‌లో బ్రెన్‌హాం టెబర్నికల్ నందు ప్రసంగించియుండిరి. టేపు నెంబరు 58-1228( సమయము ఒక గంట 27 నిమిషములు. ఎంతో తేటయైన మరియు పరిపూర్ణమైన తేటయైన అసలైన టేపు నుండి, ఈ పుస్తకము ప్రస్తుతమున్న నిర్మాణవిధాన ప్రకారము ఇది మరలా పూరించబడినది. నోట పలికిన వర్తమానమును ముద్రించబడిన పుటలపైకి సక్రమముగా బదిలీచేయుటకై ప్రతి యొక్క ప్రయత్నము చేయబడినది. మరియు ఈ వర్తమానము ఉన్నది ఉన్నట్టుగా ముద్రించబడి Voice of God Recordings వారిచే ఉచితముగా పంచిపెట్టబడుచున్నది.

ఈ పుస్తకము విశ్వాసుల స్వేచ్ఛార్పణలద్వారా లభ్యమగుచున్నది.

Published 2013

VOICE OF GOD RECORDINGS

P.O. BOX 950, JEFFERSONVILLE, INDIANA 47131 U.S.A.

**VOICE OF GOD RECORDINGS INC.**

--------------------India Office-----------------------

No 28, Shenoy Road, Nungambakkam, Chennai - 600 034, South India

Phone : 044 - 2827 4560 /  044 - 2825 1791

E-mail : india@vgroffice.org

## Copyright notice

All rights reserved. This book may be printed on a home printer for personal use or to be given out, free of charge, as a tool to spread the Gospel of Jesus Christ. This book cannot be sold, reproduced on a large scale, posted on a website, stored in a retrieval system, translated into other languages, or used for soliciting funds without the express written permission of Voice Of God Recordings®.


For more information or for other available material, please contact:


Voice Of God Recordings
P.O. Box 950, Jeffersonville, Indiana 47131 U.S.A.
www.branham.org